ప్రతిపక్షాలకు జెండా ఉంది కాని 'ఎజెండా' లేదు: ఎమ్మెల్యే



16లో..

వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 21, ఆగష్టు, 2023 16 పేజీలు

# ఈ బాటకు బస్సులు రావా ?



గుండ్లవాగు భాగానే ఉందని చెప్పిన హైవే అధికారులు

పసరా తాడ్వాయి మధ్యలో ఆగని లారీల రవాణా

మేడారం, ప్రభాతవార్త : ఈ బాటకు బస్సులు రావా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల వాహనాలతో ఈ హైవే రోడ్డు రద్దీగా ఉంటుంది. గుండ్ల వాగు వంతెన బాగా లేదని వాహనాలు నడిస్తే ప్రమాదం ఏర్పడుతుందని ఈ వాయిస్ ఎవ్వరు అన్నారో కానీ అదంతా బాధాకరంగా మారింది.

16లో...

# గోడమీదపిల్లి..

# తెల్లం చేరికపై లొల్లి

**ప్రభాతవార్త ప్రతినిధి ములుగుజిల్లా:** రాజకీయాల్లో గోడమీద పిల్లులకే ప్రాధాన్యత ఉంటోందనే విషయం మరోసారి స్పష్టమైంది.అవకాశాన్ని బట్టి అటూ ఇటూ దూకే నేతలనే అక్కున చేర్చుకునే సంస్కృతికి మేమేంతీసుపోం అన్నట్లుగా ఉద్యమపార్టీగా డప్పులూ కొడుతూపోతున్న బిఆర్ఎస్‌కూడా వ్యవహరిస్తోంది.రాజకీయ ఎత్తుగడల్లో భాగంగా ఎలాంటి అనైతికమైన చర్యలకైనా మిగతాపార్టీల లాగే మేముకూడా వెనకాడబోమనే స్పష్టతను అధికారపార్టీకూడా ఇస్తూవస్తోంది..తాజాగా భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం పరిధిలో చోటు చేసుకున్న పరిణామాలే మరోసారి ఇందుకు నిదర్శనంగా నిలిచాయి.





2 లో..

అధికారపార్టీ అనైతిక సంస్కృతి

తిట్టినోడే తిరిగిపార్టీలోకి

క్షేత్రస్ధాయి క్యాడర్లో అసంతృప్తి

రాజకీయాల్లో వెంకట్రావ్ వెన్నంటే ఓటమి

ఆయన రావడంవల్ల ఒరిగేదేమిటి

అధిష్టానానికి ఆమాత్రం అర్ధంకాలేదేంటి.?

అయోమయంలోకి నెట్టేసిన ఓ ఎమ్మెల్సీ అతి

గందరగోళంలో భద్రాద్రి కారుపార్టీ

పొంతన లేని దస్తావేజులతో హోం ఫట్

దళితుల భూములనూ వదలని అక్రమార్కులు

చూసీ చూడనట్టు స్థానిక అధికారులు,ప్రజాప్రతినిధులు

ఆందోళణ చెందుతున్న దళిత సంఘాలు

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** ప్రభుత్వాలు మారినా పేద ప్రజలు, దళితుల బతుకులు మారడం లేదని ప్రజా సంఘాలు అంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కోసం ఎన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన వాటిని అమలు చేయడంలో స్థానిక ప్రజాప్రతినిదులు అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారనేది దళిత సంఘాల వాదన. గత ప్రభుత్వాలు ఇండ్లు లేని నిరుపేదలకు, దళితులకు ఇచ్చిన పట్టా భూములు కబ్జాకు గురవుతున్నాయని

2 లో..





# శిథిలమైన కల్వర్టును పట్టించుకోండి

గూడూరు, ప్రభాతవార్త : వాగు వరదకు మట్టికొట్టుకుపోయి శిథిలమైన కల్వర్టు రోడ్డును మరమ్మతులు చేయించకుండా అలాగే వదిలేసిన పరిస్థితి మండలంలోని చక్రతండా-బొల్లెపెల్లి గ్రామాల మధ్య నెలకొని ఉంది.



16లో..

హన్మంతపూర్‌లో అసైన్డ్ భూములు

# నీ పేరుమీదాకు ఎలా..



8లో..

కూతురు నిజాయితి మెచ్చుకున్నవు సరే మళ్ళి ఎందుకు కేసు పెట్టినవు

జనగామ ప్రజలకు నేటికి కనీస వసతులు లేవు..

ఈసారి బీఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపుతారు..

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

# కబ్జా కోరల్లో ప్రభుత్వ భూములు



(మొదటి పేజీ తరువాయి..)

అంతేకాకుండా ఇనాం, లావుని సీలింగ్, అలాగే ఎక్సాల్ పట్టా ప్రభుత్వ భూములను సైతం కొంతమంది భూకబ్జాదారులు రియాల్టర్లు అందులో ఉన్న పేర్లను అడ్డుపెట్టుకొని కొంత మంది దళారులు పొంతనలేని దస్తావేజులను సృష్టించి సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులకు ముడుపులు చెల్లించి వారి అండదండలతోనే దర్జాగ రిజిస్ట్రేషన్‌లు చేయించి అమ్ముకుంటున్నారని దళిత సంఘాలు, ప్రజా సంఘాలు బహిరంగంగా ఆరోపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే 13వ డివిజన్ దేశాయిపేటలోని 306 సర్వే నెంబర్‌లోగల సుమారు 5.50 ఎకరాల సీలింగ్ భూములను గతంలో ఉన్న పేర్లను ఆసరాగా చేసుకుని దస్తావేజులను సృష్టించి కోర్టు తీర్పును కూడా లెక్క చేయకుండా కనీసం ప్రభుత్వం ద్వారా గానీ సంబంధిత భూపరిమితి శాఖ నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండానే కొంత మంది అధికారుల సహకారంతో కోట్ల విలువ చేసే భూములను కొద్ది కొద్దిగా కబ్జాదారులు అమ్ముకుంటున్నారని స్థానిక దళిత సంఘాలు ఆరోపిస్తున్నాయి. 13వ డివిజన్లోని ప్రభుత్వ భూములను గతంలో ఎన్నడూ లేని విధంగా కొంత మంది తెల్లఖద్దర్ చొక్కా రియాల్టర్లు స్థానికుల నుండి మొదలుకొని సంబంధిత అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల వరకు డబ్బులు ఎరచూపి సీలింగ్ భూములతో పాటు ప్రభుత్వం ద్వారా పట్టాలు పొందిన దళితుల భూములను కూడా ఆక్రమించి కోట్లు సంపాదిస్తున్నారని దళిత సంఘాల వాదన. 306 సర్వే నెంబర్ దేశాయిపేట నుండి ఎనుమాముల మార్కెట్‌కు పోయే బైపాస్ మేయిన్ రోడ్డుకు గల సుమారు 2.5 ఎకరాల సీలింగ్ భూమిని ఆక్రమించినట్టు మరల ఇటీవల అందులోని మేయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 15 గుంటల భూమిని రాత్రికి రాత్రే ఒకవైపు రోడ్డును ముళ్లకంపలతో మూసివేసి ఉద్రిక్తత నడుమ ఇద్దరు పెద్ద మనుషులు కూర్చుని దాదాపు 72 గంటల్లోనే ప్రహారిగోడతో పాటు మూడు గేట్లను బిగించినట్లు సమాచారం. ఇట్టి నిర్మాణ పనులు జరుగుతున్నప్పుడు స్థానిక దళిత సంఘాలు, 2011లో ప్రభుత్వం పట్టాలు పొందిన కొంత మంది లబ్ధిదారులు దళితులు ప్రశ్నించగా బెదిరించి భయబ్రాంతులను గురి చేశారని వారు చెబుతున్నారు. ఈ కబ్జాలపై సంబంధిత మండల రెవిన్యూ అధికారులకు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా కాలయాపన చేయడం జరిగిందని కొన్ని మార్లు కొంత మంది అధికారులు కోర్టుకు వెళ్ళండి అంటూ ఉచిత సలహాలు ఇవ్వడం జరిగిందని మాదిగ సంక్షేమ సంఘం ప్రతినిధులు మండిపడుతున్నారు. 302,



306, 308 సర్వే నెంబర్లలో గల ప్రభుత్వ భూములు కబ్జాలకు గురువుతున్నాయని ఈ విషయాలపై ఇటీవల వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కూడా పలుమార్లు ఫిర్యాదులు చేసినట్టు విశ్వసనీయ సమాచారం. ఈ కబ్జాలపై కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోనట్లయితే హైకోర్టును ఆశ్రయించి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని దళిత సంఘాలు తెలుపుతున్నాయి.







# రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత దేశ రక్షణలో ముందుకు సాగాలి

### జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ అధ్యక్షతన జిల్లా స్థాయి రివ్యూ మీటింగ్ కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న ఎన్నికల దృష్ట్యా యూత్ కాంగ్రెస్ అంతర్గత అంశాలు, పార్టీ ఆదేశం మేరకు చేపట్టిన యూత్ జోడో బూత్ జోడో డోర్ టూ డోర్ క్యాపెనింగ్, సోషల్ మీడియా ద్వారా పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధానంపై నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ముందుగా యువజన కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మయూరి సెంటర్‌లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి జయంతి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ.. భారత దేశ ప్రధానిగా అతి చిన్న వయసులోనే బాధ్యతలు చేపట్టి, ఈ దేశం అనేక సంస్కరణలు చేపట్టి, దేశ అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచిన రాజీవ్ గాంధీ స్ఫూర్తితో యువత రాజకీయాల్లోకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండూరి హృదయ్‌కిరణ్, పమ్మి అశోక్, రాజీవ్ గాంధీ, మసకట్ల రాధాకృష్ణ, బానోత్ రాజేష్, మారుతి కోటి, భూక్యా రవి, భూక్యా అనిల్ లాల్, భూక్యా బద్రు నాయక్, వినుకొండ రాంబాబు, మహమ్మద్ ఫక్రుద్దీన్, నితీష్ రానా, జి.ఉదయ్‌కుమార్, సైదాన్ రావు, గంగరాజు, దారెల్లి రాకేష్, జేవి రత్నం బాబు, బానోత్ నరసింహ, పి.జాన్‌పాషా, ఎం.సీతారాములు, ఏ.దుర్గాప్రసాద్, టి.గణేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పది

### ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ సభ్యులు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :**

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం ఎంతో గొప్పదని ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ అసోసియేషన్ అధ్యక్షులు గుండెపోగు నరేష్ అన్నారు. నగరంలో బల్లెపల్లిలో గల మధర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో ఖమ్మం డిస్ట్రిక్ మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం వికలాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరూ ఎదుటి వారికి సాయ పడే గుణం అలవర్చుకోవాలని సూచించారు. ఇంక ముమ్మందు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నిషియన్‌లు వంకాయల నవీన్, మాణిక్యాల మోహన్‌రావు, సీనియర్ ల్యాబ్ టెక్నిషియన్ విజయకుమార్, నారాయణ రావు, ఇమ్రాన్, కల్యాణ్, యాళ్ళబోయిన నవీన్, చుంచు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోడమీదపిల్లి.. తెల్లం చేరికపై లొల్లి

(మొదటి పేజీ తరువాయి..)

బిఆర్ఎస్ పార్టీకి పొంగులేటి ఫోబియా బాగానే ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తనకంటూ ఒకమార్కును ఏర్పాటుచేసుకొని రాజకీయాల్లో ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న మాజీ ఎంపి పొంగులేటి రాజకీయపరమైన పరిణామాల నేపథ్యంలో అధికార బిఆర్ఎస్ పార్టీని వీడారు. సహజంగానే ప్రజల్లో మమేకమై అందరివాడిగా గుర్తింపు తెచ్చుకున్న పొంగులేటి అధికారపార్టీని వీడటం రాజకీయం సంచలనంగానే మారిందని చెప్పవచ్చు. ఆయన బిఆర్ఎస్‌ను వీడిననాటిన ఆయన ప్రతీఅడుగును గమనిస్తూ వస్తున్న కారుపార్టీ పొంగులేటి కాంగ్రెస్‌తీర్థం పుచ్చుకోగానే ఆయన్నే లక్ష్యంగా చేసుకొని రాజకీయఎత్తుగడలు, విమర్శలు చేయడం ప్రారంభించింది. అధికారపార్టీని కాదని ఆయనతో పాటు అడుగులు వేస్తున్న నేతలను టార్గెట్‌చేసేదిశగా ప్రత్యేకమైన కార్యచరణ రూపొందిన బిఆర్ఎస్ అందుకు అనుగుణంగా పావులు కదుపుతోంది. అందులో భాగంగానే పొంగులేటి శిభిరాన్ని విచ్ఛినంచేసేలా ఓ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని రూపొందించి ఆదిశగా కార్యాచరణ మొదలెట్టేసారు. ఓవైపు విచ్ఛిన్న ఫార్ములాను అనుసరిస్తూ మరోవైపు శ్రీనివాసరెడ్డి కోటరినీ బలహీనపర్చేలా రంగంసిద్ధంచేస్తూ అందుకు అనుగుణంగా ప్రచారం మొదలెట్టారు. తాజాగా శ్రీనివాసరెడ్డికి అత్యంత ఆప్తుడైన భద్రాచలంకు చెందిన వైద్యుడు తెల్లం వెంకట్రావును కాంగ్రెస్‌నుండి తిరిగి బిఆర్ఎస్‌లో చేర్చుకొని పొంగులేటికి షాక్‌ఇచ్చినట్లుగా బాగానే ప్రచారం చేసుకుంటున్నారు. అయితే అపజయాలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరున్న, అవకాశాన్ని బట్టి అటూఇటూ దూకే తెల్లంను పార్టీలో చేర్చుకోవడంపై ప్రచారమాధ్యమాల్లో వస్తున్నంత ప్రచారానికి ,క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులకు పొంతనే లేదనేది నియోజకవర్గంలోని మెజారిటీ మండలాల్లోని బిఆర్ఎస్ నాయకత్వం, గులాబీసైన్యం నుండి వస్తున్న అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటే అర్థంఅవుతోంది. పొంగులేటిని బలహీనపర్చేదిశగా సాగుతున్న ప్రచారంకంటే తెల్లంవెంకట్రావ్ పార్టీలో తిరిగి చేరడంపట్ల వెలువెత్తుతున్న నిరసనలే ఎక్కువగా ఉన్నాయనేది అధికారపార్టీ నేతలనుండే అభిప్రాయాలు వ్యక్తంకావడం చూస్తే క్షేత్రస్థాయిలో అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా అధిష్ఠానం తీసుకున్న హడావిడి నిర్ణయం సరైనది కాదనేది స్పష్టమౌతోంది.

### పోవడం,రావడం ఆయన ఇష్టమేనా..

సరైన కారణాలు లేకుండా వ్యక్తిగతమైన, ఆర్థిక పరమైన ప్రయోజనాల కోసం స్థిరత్వంలేని రాజకీయాలు చేసే తెల్లం వెంకట్రావ్ ఇష్టారాజ్యంగా పార్టీని వదలడం రావడం చేస్తూ ఉండటాన్ని భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని మెజారిటీ మండలాల్లో బిఆర్ఎస్ శ్రేణులు వ్యతిరేకిస్తున్నాయి. పార్టీలో సముచితమైన గౌరవాన్ని ఇచ్చినా కూడా పొంగులేటి వెంట చెప్పాపెట్టకుండా వెళ్లి ఆయనతోపాటు పార్టీని, అధిష్టానాన్ని వ్యతిరేకించిన తెల్లంను తిరిగి పార్టీలోకి తీసుకునేముందు నియోజకవర్గం నేతలు అధిష్ఠానానికి గుర్తురాలేదా అనే ప్రశ్నలు నియోజకవర్గంలోని మెజారిటీ మండలాల నాయకత్వంనుండి వ్యక్తంఅవుతున్నాయి. దాదాపు అన్నిమండలాలకు సంబందించిన మండలపార్టీల అధ్యక్షులు తెల్లం చేరికపై నిరుత్సాహంతోనే ఉన్నారనే ప్రచారం సాగుతోంది. క్షేత్రస్థాయిలో బెదిరింపులు, ఇబ్బందులను తట్టుకొని పార్టీ నిర్ణయాలనే శిరసావహిస్తూ వస్తున్న క్యాడర్‌తో సంబందంలేకుండా అవకాశవాదులను పార్టీలోకి ఆహ్వానిస్తే కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయనే భావన గులాబీశ్రేణుల్లో నెలకొంది. తెల్లం తిరిగి పార్టీలోకి వస్తున్నారనే విషయంతెలియగానే మెజారిటీ మండలపార్టీఅధ్యక్షులు సమావేశం అయి తెల్లంతీరునుతప్పుపట్టినట్లు తెలుస్తోంది. పార్టీ అభివృద్ధి కోసం దశాబ్దాలుగా శక్తివంచనలేకుండా పనిచేస్తున్న అర్హులైన ఎంఎల్‌ఏ స్థాయి నేతలు పార్టీలో ఉన్నప్పటికీ వారిని కాదని గోడమీద పిల్లులకు ఎంఎల్‌ఏ టిక్కెట్ ఇస్తామని చెప్పి పార్టీలోకి తీసుకోవడం నియోజకవర్గంలోని ఏజెన్సీ మండలాల్లో నిరసనలు వ్యక్తమౌతున్నాయి. పార్టీల విజయపరంపర గాలులు వీస్తున్న సమయంలోనే ఒకసారి ఎంపిగా, మరోసారి ఎంఎల్‌ఏగా పోటీచేసి ఓడిన తెల్లంను పార్టీలోకి తీసుకోవడంవల్ల పార్టీకి ఒరిగేది ఏమీలేదని అధిష్ఠానం నిర్ణయం పరోక్షంగా ప్రతిపక్షాలకు మేలుచేసేవిదంగానే ఉందనే భావన ఇక్కడ కారునేతల్లో నెలకొంది.

### నిస్తేజ రాజకీయాలే..

తెల్లం వెంకట్రావ్ తిరిగి పార్టీలో చేరడంవల్ల పార్టీ కార్యకలాపాలు పరుగులు పెట్టేఅవకాశాలేవీలేవు. వాస్తవానికి మొదటినుండీ తెల్లం రాజకీయంగా వేసే ప్రతిఅడుగు నిస్తేజంగానే ఉంటోంది. కార్యకర్తలతో కలవడం, క్షేత్రస్థాయిలో పర్యటనలు చేయడంవంటివి దాదాపు ఆయన చరిత్రలోనే లేవు. విభేదాలకు అతీతంగా పార్టీనాయకత్వాన్ని క్యాడర్‌ను కలుపుకుపోయే మనస్తత్వం ఆయనకు లేదనేది అనేక సంధర్భాల్లో ప్రస్ఫుటమైంది. అటు పార్టీ క్షేత్రస్థాయి క్యాడర్‌తోగానీ ఇటు ప్రచారమాధ్యమాలతోగానీ అంటీముట్లగాఉంటూ తనవైద్యమేదో తానుచేసుకునే దిశగానే ఆలోచనచేసే తెల్లం అవకాశాన్ని బట్టి పార్టీలు మారుతూ గోడమీదపిల్లి అనే సామెతను గుర్తుచేస్తూ ప్రజల్లో విమర్శలపాలౌతుంటే ఆయన్ని బిఆర్ఎస్ పార్టీ గౌరవించడం హాస్యాస్పదంగానే అనిపిస్తోంది.

# దొంగతనం కేసులో నిందితుల అరెస్టు

**మ ంగపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
మంగపేట పోలీసుల స్టేషన్ పరిధిలోని కమాలపూర్ గ్రామంలో సాయి బాబా ఆలయంలో జరిగిన హుండీ దొంగతనం కేసులో పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఏఎస్పీ ఏటూరునాగారం సంకీర్త, సిఐ ఏటూరునాగారం పర్యవేక్షణలో సాయి బాబా గుడిలో హుండీ దొంగ తనం జరుగగా ఎస్సై జి. రవి కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో కమలాపురం గ్రామంలో పోలీసులకు సమాచారం మేరకు గ్రామంలోని పల్లె ప్రకృతి వనం వద్దకు వెళ్లే సరికి అక్కడ నిమ్మల వినయ్ కుమార్ మరో ముగ్గురు వ్యక్తులు పోలీసులను చూసి పారిపోతుండగా వారి వెంబడించి పట్టుకొని విచారించగా వారు చేసిన వివిధ నేరాల



గురించి ఒప్పుకున్నాట్లు పోలీసులు తెలిపారు. కమలాపురం గ్రామంలోని సాయిబాబా గుడిలో దొంగతనంతో పాటు గతంలో మరికొన్ని నేరాలు చేశామని వారు ఒప్పుకున్నట్లు ఎస్సై తెలిపారు. వీరు దొంగిలించిన సొమ్మును చూపగా అట్టి సొమ్మును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో నిందితులైన నిమ్మల వినయ్ కుమార్, ఇటుకల నిఖిల్, మరో ఇద్దరు బాలురులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు ఇలా ఉన్నాయి. సాయిబాబా ఆలయంలో దొంగిలించిన హుండీ, రూ. 18,880 లు నగదు, బజాజ్ డిస్కవరీ బైక్, 8 గ్రాముల నల్లపూసల తాడు, 1 బంగారు బిల్ల, 7 గ్రా. బంగారు గొట్టాలు (14 గ్రా.బంగారం) ఉంది. ఈ కేసుల నిందితుల అరెస్టుకు కృషిచేసిన సిబ్బంది హెచ్.సి సూర్యనారాయణ, పీసీలు ఆలం మోహన్ కుమార్, జి. రాజ్ కుమార్, ఎన్. నాగరాజు, డి. చంద్రమోహన్, ఎన్. సురేష్, బి. భద్రు, సిహెచ్. ప్రసాద్‌లను ఎస్సై రవి కుమార్ అభినందించారు.

# తండ్రిని హతమార్చిన తనయుడు..!

**-మద్యానికి బానిసై ఘాతుకం**

**భూపాలపల్లి రూరల్, ఆగష్టు 20, ప్రభాతవార్త**

మద్యానికి బానిసై తండ్రిని హత్య చేశాడు ఓ తనయుడు. మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వడం లేదని కక్ష సాధించిన ఆతనయుడు తండ్రిని హతమార్చాడు. వివరాల్లోకి వెళితే.. భూపాలపల్లి మండలంలోని దూదేకులపల్లి గ్రామానికి చెందిన గుమ్మడి తిరుపతయ్య(48) ఇదే గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన కుమారుడు అయిన గుమ్మడి ధనుంజయ్(17) గత కొద్ది రోజులుగా మద్యానికి బానిసై ఎలాంటి పని చేయకుండా ఉంటున్నాడు. ఈక్రమంలో ఈనెల 16వ తేదీన ఇంటి వద్ద ఉన్న తిరుపతయ్యను మద్యానికి డబ్బులు కావాలని అడిగాడు. డబ్బులు ఇవ్వనని అనడంతో కోపోద్రిక్తుడైన తన కుమారుడు కర్రతో విచక్షణ రహితంగా చితకబాదాడు. దీంతో అక్కడికక్కడే చనిపోయాడు. కాగా మృతదేహన్ని ఇంట్లోనే భద్రపరిచాడు. ఆదివారం తెల్లవారు జామున బయట పడేసేందుకు వెళ్లగా అసలు విషయం బహిర్గతం అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# రెండవ ఏఎన్ఎంలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-కందిక చెన్నకేశవులు**

**-ఏఐటియూసి వరంగల్ జిల్లా అధ్యక్షులు**

**నెక్కొండ, ఆగస్టు 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎం అందరిని ఎటువంటి షరతులు లేకుడా రెగ్యూలరేషన్ చేయాలని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెక్కొండ మండల



కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కందిక చెన్నకేశవులు మాట్లాడుతూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న ఏఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవితితల్లి ప్రేమ చూపెడుతుందని కార్మిక సంఘాల ప్రతినిధి బృందం తో తెలంగాణ ప్రజా ఆరోగ్య సంచాలకులు శ్రీనివాస్‌తో జరిగిన చర్చల్లో ఏఎఎన్ఎంల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని తక్షణమే న్యాయపరమైనటువంటి రెండవ ఏఎన్ఎంలను రెగ్యూలర్ చేయాలన్న ఏకైక డిమాండ్‌తో ఏఐటియూసి ఆధ్వర్యంలో సమ్మె చేస్తుండగా ప్రభుత్వం నోటిఫికేషన్ విడదల చేయడం తోపాటు వారి డిమాండ్లన్నింటిని అలసత్వం చేస్తుందన్నారు.

# ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించి ఆదుకున్నారు..!

**- సంఘమిత్ర సొసైటికి ధన్యవాదాలు**

**పరకాల, ఆగస్టు 20, ప్రభాతవార్త**

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న తనను సంఘమిత్ర సొసైటి ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించి ఆదుకుందని పరకాల పట్టణంలోని మాదారం కాలనికి చెందిన పసుల హైమా తెలిపారు. పట్నంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చర్చింగా ఆక్సిజన్ కన్సంటేటర్ అవసరం అని చెప్పారన్నారు. అది కొనే స్తోమత లేపోవడంతో తాతులను వేడుకున్నాని చెప్పారు. ఈ క్రమంలో సంఘమిత్ర సొసైటి వ్యవస్థాపకుడు హరిప్రసాద్ స్పందించి హైమ కుటుంబ సభ్యులకు ఆక్సిజన్ అందించి ఆదుకున్నారని తెలిపారు. తనకు ఆక్సిజన్ కాన్సంట్రేటర్ అందించిన హరిప్రసాద్, సొసైటి కార్యదర్శి క్రాంతి సంతోష్‌లకు హైమ,



ఆమె భర్త రవి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తొమ్మిదేండ్లలో మైనార్టీలకు రూ.15వేల కోట్లు

**-రూ.లక్ష చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే**

**పరకాల, ఆగస్టు 20, ప్రభాతవార్త**

తొమ్మిదేండ్లలో తెలంగాణరాష్ట్ర ప్రభుత్వ పరిపాలనలో మైనార్టీ కోసం రూ.15వేల కోట్లు వెచ్చించిందని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఆదివారం హన్మకొండలోని ఆయన నివాసంలో నియోజకవర్గంలోని 13 మందికి రూ.లక్ష మైనార్టీ ఆర్థిక సహాయం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ



సర్కారు సబ్బండ వర్గాలకు అండగా ఉంటున్నదని పేదరిక నిర్మూలనకు ఎనలేని కృషి చేస్తునదని పేర్కొన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ సర్కారు బడ్జెట్లో 2200 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నదని తెలిపారు. మైనార్టీలంతా బిఆర్ఎస్‌కు సీఎం కేసిఆర్‌కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా తొలివిడుతలో మొత్తంగా పదివేల మంది మైనార్టీలకు రూ.లక్ష సాయాన్ని అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రినిదులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సంక్షేమ పథకాల అమలుకు చిరునామ బీఆర్ఎస్



**నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేయడానికి చిరునామా బిఆర్ఎస్ ప్రభుత్వమని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో సర్పంచ్ దాసి పూలమ్మ- రాజ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతథిగా పాల్గొన్న సారంగపాణి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎన్నికలకు ముందు చేసిన వాగ్ధానాలనలో 80 శాతం పనులు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అమలు చేయడంతో పాటు మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాడని ఆయన పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం రాజకీయాలకు పార్టీలకు అతీతంగా పారదర్శంగా జరగాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు పిండికుమారస్వామి, మాజీ అధ్యక్షుడు కూస లింగయ్య, ఉపసర్పంచ్ బాదావత్ రవి, శ్రీపతికొమురయ్య, రమేష్, సాయిలు, సురేందర్, కుమారస్వామి, సుధాకర్, కిష్టయ్య, రాజు, సలింగ రాజు, యుగేందర్, ఈర్య తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



**చెన్నారావుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

అనారోగ్యంతో మృతిచెందిన బాదిత కుటుంబాన్ని ఆదుకుంటామని బహుజన ఐక్యవేదిక నియోజకవర్గ కన్వీనర్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు యూనివర్సిటి పాలకమండలి సభ్యులు డా.గుండాల మదన్‌కుమార్ అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో పొన్నాల ఎల్లమ్మ అనే మహిళా కిడ్నీవ్యాదితో బాదపడుతూ శనివారం రాత్రి మృతిచెందింది. మృతురాలికి భర్త కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న మదన్‌కుమార్, గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహంపై పూలమాల వేసి మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. కడు పేదరికంలో ఉన్న కుటుంబానికి తనవంతు సహాయం ఉంటుందని ఆయన అన్నారు. అలాగే పిల్లల చదువుల కోసం సహకారం అందిస్తామని ప్రభుత్వం నుండి లబ్ధి జరిగేలా చూస్తామని భరోసా అందించారు. వీరి వెంట బుల్లెట్ వెంకన్న ముదిరాజ్, బహుజన కో కన్వీనర్ ఒంటరి రాములు, గుండాల శ్రీశైలం, శ్రీనివాస్, గ్రామీణ వైద్యుడు అనిల్, యాకుబ్, వెంకన్న, కన్నం మదన్, అబ్బదాసి భాస్కర్, పెరిక సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకై కృషి చేయాలి

-కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య

-కాటారంలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

రాజీవ్‌గాంధీ సేవలు మరువులేనివని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం కాటారం మండలకేంద్రంలోని తిమోతి అనాధ బాలుర ఆశ్రమ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిరుపేద విద్యార్థులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం ఎంపిపి పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ..భారతదేశంలో ఐటి రంగ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగా అభివృద్ధికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయ సాధనకై అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్, సీనియర్ నాయకులు చీమల వెంకటస్వామి, కుంభం రమేష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు



చీమల సందీప్, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, నాయకులు రాజబాబు, శివ, రాజశేఖర్, జనార్దన్, సారయ్య, పవన్, మైనార్టీ నాయకులు దాదామియా తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్‌గాంధీ సేవలు మరువలేనివి

-ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**మహాముత్తారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

రాజీవ్‌గావధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మహాముత్తారం మండలకేంద్రంలో ఆదివారం రాజీవ్‌గాంధీ 79వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి తీపి పంపకాలు చేసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రాజీవ్‌గాంధీ నవతరానికి



ఆదర్శంగా నిలిచారని అన్నారు. యువకులకు దేశ భవిష్యత్‌లో ప్రధానంగా భాగస్వామ్యం ఉండాలని 18సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పించిన మహనీయుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా ఉండాలని సాంకేతిక రంగంలో పునాదులు వేసి సిడాట్ అనే కార్యక్రమంల ద్వారా టెలిఫోన్‌ను గ్రామాల్లో ప్రజలు ఉపయోగించే విధంగా కృషి చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య, మండల ఉపాధ్యక్షుడు గద్దం రాజబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వంశీరాజ్, మండల ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు, మండల ఉపాధ్యక్షుడు కొండగొర్ల అశోక్, మహాముత్తారం ఉపసర్పంచ్ వేముల మధూకర్ గౌడ్, వార్డు సభ్యుడు దామరకుంట తిరుపతి, సీనియర్ నాయకులు శ్రీరామ్ రాజబాబు, చకినాల రాజయ్య, యువజన నాయకులు శ్రీపతి శ్రీనివాస్, గుండాల మహేందర్, మురుకుట్ల శేఖర్, చీటూరి కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి, మంథనిలో బీసీలకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

-తెలంగాణ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శేఖర్ నాని



**భూపాలపల్లి, ఆగష్టు 20, ప్రభాతవార్త**

భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో ప్రతి రాజకీయ పార్టీలు బీసీలకు మాత్రమే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు శేఖర్ నాని అన్నారు. ఈసందర్భంగా శేఖర్ నాని మాట్లాడుతూ..బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకునే నేతలకు బీసీల ఓటే బ్రహ్మాస్త్రం కావాలని అన్నారు. బీసీలు అంతా ఏకమై రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని అన్నారు. 2024బీసీ ముఖ్యమంత్రి అయితే తప్పేంటి అని వారు ప్రశ్నించారు. ముఖ్యంగా భూపాలపల్లి, మంథని నియోజకవర్గాల్లో బీసీలకే అన్ని రాజకీయ పార్టీలు టికెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# మద్యం తాగి వాహనాలు నడుపవద్దు

-కాటారం ఎస్ఐ ఎం.అభినవ్

-కాటారంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్



**కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ అన్నారు. ఆదివారం రాత్రి కాటారం పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్ఐ అభినవ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ..మద్యం తాగి వాహనాలు నడిపి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు వీధిన పడుతాయని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ మద్యం తాగి వాహనాలను నడుపవద్దని సూచించారు. ఈతనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు చల్ల పరామర్శ



**కాటారం, ఆగష్టు 20, ప్రభాతవార్త**

కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన చినాల సత్తమ్మకు ఇటీవలే శస్త్ర చికిత్స జరుగగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి పరామర్శించి ఓదార్చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. అదేవిధంగా మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామానికి చెందిన చల్ల ఓదేలే యాదవ్ బార్య దేవిక అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేశారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**గోవిందరావుపేట ప్రభాతవార్త:**



గోవిందరావుపేట మండల కేంద్రంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామ అధ్యక్షులు రామచంద్రపు వెంకటేశ్వర్లరావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల అధ్యక్షుడు పాలడుగు వెంకట కృష్ణ విచ్చేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధులు జెట్టి సోమయ్య, జిల్లా నాయకులు కనత నాగేంద్రరావు, కార్యనిర్వాహన కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, మండల అధ్యక్షురాలు మందలి నాగమణి, మండల మహిళ ఉపాధ్యక్షురాలు చొంపదండి వసంత, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి గుండె శరత్, విజయ, బుచ్చమ్మ తదితర నాయకులు పాల్గొన్నారు.




# వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు



**రాయపర్తి, ఆగష్టు 20, ప్రభాతవార్త**

రాయపర్తి మండలం జగన్నాధపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాడిపెల్లి రవి, సైదల కూతురు రవళి- అనిల్ వివాహ వేడుకల్లో ఆదివారం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ముణావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గూడెల్లి శ్రీలత శ్రీనివాస్, మాజీ ఎంపిపి నాగపురి రాంబాబు, మండల నాయకులు, బద్దం రంగారెడ్డి, బద్దం వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళ్లగంతలతో నిరసన తెలిపిన ఐక్యవిద్యార్థి సంఘం నాయకులు



**నర్సంపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త**

హైదరాబాద్ ఎల్బీనగర్‌లో అర్ధరాత్రి గిరిజన మహిళ వరలక్ష్మిబాయిపై దాడులకు పాల్పడిన పోలీసులను కఠినంగా శిక్షించాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు యూఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, ఎన్‌టీవీఎస్ మొగిళి చర్ల సందీప్, గుర్రం అంజయ్, బానోతు రామన్ననాయక్, కొమ్ముకు రవిలు అన్నారు. మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపించాలని కళ్లగంతలతో అంబేద్కర్ సెంటర్లో ఆదివారం ఐక్యవిద్యార్థి సంఘం నాయకులు నిరసన తెలిపారు. గిరిజన మహిళ దగ్గర ఉన్న డబ్బులు బంగారంను దోచుకున్న పోలీసులపై దారిదోపిడి చోరి కేసు నమోదు చేయాలని వరలక్ష్మిబాయి కుటుంబానికి 50లక్షలు ఎక్స్‌గ్రేషియా, డబుల్‌బెడ్‌రూమ్‌తో పాటు పిల్లలకు పై చదువులకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని నర్సంపేటలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ ముందు నిరసన తెలిపారు. ఈ తెలంగాణ ప్రభుత్వంలో రక్షణ కల్పించాల్సిన పోలీసు అధికారులే, స్వాతంత్ర్య దినోత్సవం నాడు ఒక మహిళపై థార్డ్ డిగ్రీ ఉయోగించి చిత్రహింసలు పెట్టిన వారిని తక్షణమే ఈ సంఘటనకు కారకులైన కానిస్టేబుల్ ఎస్సైలతో పాటు ఉన్నతాధికారులను కూడా వాళ్ల ప్రమేయం ఉందని తక్షణమే వారిని కూడా విచారించి సస్పెండ్ చేసి జైలు పంపించాలని అన్నారు. లేని యెడల ఉద్యమాలు ఉధృతంగా చేస్తామని అన్నారు. లేనియెడల ఉద్యమాలు ఉధృతంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌నాయక్, రాజు, నాయక్, రమేష్ పాల్గొన్నారు.

# భారత దేశంలో సాంకేతికి విప్లవానికి ఆధ్యం పోసింది రాజీవ్‌గాంధీ

**-ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు**



**ప్రభాతవార్త- హన్మకొండ:**

సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటిపడే విధంగా పునాదులు వేసింది రాజీవ్ గాంధీ అని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి, ఎంసిఎం కూడలి వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్ధవంతంగా సుస్థిర పాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్‌గాంధీ చరిత్రకెక్కారన్నారు. భారతదేశంలో ఐటీ రంగానికి పునాధులు వేసిన దూరదదర్శి రాజీవ్‌గాంధీ, సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే విధంగా పునాధులు వేసింది రాజీవ్‌గాంధీ అన్నారు. భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు ఆధ్యులు రాజీవ్‌గాంధీ అన్నారు. రాజీవ్‌గాంధీ అధికారంలో ఉన్న సమయంలో ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీలు, ఎంటీఎన్‌ఎల్, వీఎస్‌ఎన్‌ఎల్ అభివృద్ధి చేయబడ్డాయన్నారు. యువతకు 18 సంవత్సరాలకే ఓటు కల్పించింది రాజీవ్‌గాంధీ అన్నారు. ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులుప సాంకేతిక విద్యను నెర్చుకునేలా చేసింది రాజీవ్‌గాంధీ అన్నారు. రాజీవ్‌గాంధీ సంస్కరణ ఫలితాలు మనం ఇప్పుడు అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట నియోజకవర్గ బాధ్యులు నమిండ్ల శ్రీనివాస్, పిసిసి మాజీ సభ్యులు ఈ.వి శ్రీనివాసరావు, జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మిర్జా అజిజుల్లాబేగ్, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఐఎన్‌టియూసి అధ్యక్షుడు కూర వెంకట్, జిల్లా ఏఐయూడబ్ల్యూసీ జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వన్న,, ఎవీ సమత, జిల్లా ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్, టిపిసిసి ఓబీసీ డిపార్టుమెంట్ కన్వీనర్ పులి రాజు, సీనియర్ నాయకులు తౌటం రవీందర్, మహమ్మద్ అంకూష్, నల్ల సత్యనారాయణ, బండారి జనార్ధన్‌గౌడ్, బొంంత సారంగం, ఇప్ప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## నగర అభివృద్ధికి అందరూ సమిష్టిగా పనిచేయాలి

- మైసమ్మ, పోచమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి
- సమస్యలను తక్షణమే పరిష్కరించాలి
- ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



**ప్రభాతవార్త- హన్మకొండ:**

వడ్డెపల్లి పార్కులో 60వ డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలో ముఖ్య నాయకులు, వివిధ విభాగాల అధికారుల సర్వసభ్య సమావేశాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ నిర్వహించారు. ఇందులో ప్రధానమైన ఐదు సమస్యల గురించి ప్రస్థావించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ నగరాభివృద్ధిలో భాగంగా రోడ్డు వెడల్పు, డ్రైనేజీ నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని అన్నారు. పెరుగుతున్న జనాభా ప్రాతిపాదికన రోడ్ల నిర్మాణ చాలా చిన్నదిగా ఉందని అందుకోసం రోడ్డును వెడల్పు చేసే బాధ్యతలను కూడాకు అప్పగించామని తెలిపారు. వడ్డెపల్లిలో పోచమ్మ, మైసమ్మ పండుగల నిర్వహణ తేదిలను అశోక్‌పూజారిని అడి సెప్టెంబర్ 3వ తేదిన మైసమ్మ పండుగను సెప్టెంబర్ 10వ తేదిన పోచమ్మ పండుగను ఘనంగా నిర్వహించాలని ఏర్పాట్లను చూడాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసినటువంటి భారీ వర్షాలకు 60 డివిజన్ పరిధిలో పూర్తిగా ఇల్లు కోల్పోయిన వారికి డబుల్‌బెడ్ రూమ్ ఇస్తామని, పాక్షికంగా ధ్వసమైన ఇండ్లకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని అన్నారు. గృహలక్ష్మి పథకం కింద అర్హులైనటువంటి లబ్ధిదారులు అప్లే చేసుకోవాలని అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఇప్పటికే అర్హులైన వారిని ఎంపిక చేసి వారికి బీసీ బందు పథకం కింద లక్ష రూపాయల రుణ సహాయాన్ని 300 మందికి అందించామని మరోక దఫా కూడా ఈ విధంగా అప్లే చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ మిడిదొడ్డి స్వప్న, శ్రవణ్‌కుమార్, వివిధ సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాళోజి కళాక్షేత్రం పనుల్లో వేగం పెంచండి

**-ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్**



**ప్రభాతవార్త- హన్మకొండ:**

కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని నాణ్యత పాటించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులపై ఆదివారం తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, కలెక్టర్ సిక్తాపట్నాయక్, షేక్ రిజ్వాన్‌బాషాతో కలిసి కాళోజి కళాక్షేత్ర పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్ర నిర్మాణ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కాళోజి ప్రాముఖ్యత, విశిష్టత చరిత్ర తెలిపేలా నిర్మాణ పనుల్లో ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. కళాక్షేత్రం నిర్మాణంలో సైతం శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూడా సీపవో అజిత్‌రెడ్డి, డీఈఈ రఘునందన్‌రావు, ఏఈలు పాల్గొన్నారు.

## వృత్తి హోంగార్డు- ప్రవృత్తి ఇల్లు కట్టుకోకుండా అడ్డు

**-సిపికి ఫిర్యాదు చేసిన బాధతుడు**



**పరకాల, ఆగస్టు 20, ప్రభాతవార్త**

పరకాల మండలం మల్లక్కపేట గ్రామానికి చెందిన హోంగార్డు హన్మకొండలో పనిచేస్తున్నాడు. గ్రామంలోని తన సొంత సోదరుడు గృహ నిర్మాణం చేపట్టగా తరుచుగా వేధిస్తూ నష్టానికి గురి చేశాడని బాధతుడు బానాల హయాగ్రీవచారి తెలిపారు. హోంగార్డు హోదాలో ఉండి బానాల సత్యనారాయణ గ్రామ పెద్దల మాట వినకుండా పోలీస్ హోదాలో బెదిరిస్తూ తనను ఇల్లుకట్టుకోకుండా చేస్తున్నాడని తెలిపారు. ఇప్పటి వరకు ఇంటి నిర్మాణానికి తీసుకువచ్చి ఇసుక, సిమెంట్ బస్తాలు వర్షాల దాటికి పాడై పోయాయని హయాగ్రీవచారి తెలిపారు. ఈ విషయమే జూన్ 22న పరకాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. పలుమార్లు తనపై పోలీస్ మార్క్ దాడికి పాల్పడ్డాడని చెప్పారు. ఈ విషయాలన్నీ పోలీసులకు తెలిసినప్పటికి డిపార్ట్‌మెంట్ వారిని ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. తన నిర్మాణాన్ని అడ్డుకోవడమే గాకుండా తన భార్య బిడ్డలను తీవ్రంగా దూషించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ మేరకు సీపీకి కూడా పిర్యాదు చేసినట్లు హయగ్రీవచారి తెలిపారు. తనకు న్యాయం చేయాలని ఆయన ప్రాధేయపడుతున్నాడు.

## ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

**-నివాళ్లర్పించిన కాంగ్రెస్ నేతలు**

**రాయపర్తి, ఆగస్టు 20, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యానాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యాన్ని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్‌గాంధీకి దక్కుతుందని అన్నారు. భారతదేశాన్ని ఆధునికంగా పునాధులు వేశారని అన్నారు. దేశానికి ఆయన ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు గుగులోతు శ్రీనునాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, మైనార్టీ సెల్ అధ్యక్షులు అఫ్రోజ్‌ఖానాన్, సొసైటి డైరెక్టర్ కుంట రమేష్, సొసైటి డైరెక్టర్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి మహమూద్, జిల్లా నాయకులు, ఓరుగంటి వెంకన్న, గబ్బెట బాబు, మండల సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, భగవాన్, వల్లపు కుమార్, మాలోతు కిషన్, కుంట రాజు, పిరాని ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా రహదారుల ఆక్రమణ..!

**-రోడ్లమీద తోపుడు బండ్లా**
**-ప్రశ్నిస్తే చివాట్లు**
**-ఇక్కడ పాలన వ్యవస్థ నిల్**

**పరకాల- ప్రభాతవార్త**



పరకాల పట్టణంలో ఇష్టారాజ్యంగా రహదారులను ఆక్రమించవచ్చు. నాలాలపై నిర్మాణాలు చేసుకోవచ్చు. ఎందుకంటే ఇక్కడ పాలనా వ్యవస్థ శూన్యంగా మారడమే ఈ క్రమంలో పరకాల బండ్ల వ్యాపారులు యదేచ్ఛగా రహదారులను ఆక్రమిస్తున్నా జనాలు అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోవడం గమనార్హం. రహదారులపై తోపుడు బండ్లు పెట్టి జనాలకు, వాహనదారులకు ఇబ్బంది కలిగి ప్రశ్నిస్తే వారిని బూతులతో చివాట్లు పెట్టడం వారి సంస్కృతి, ప్రతి రోజు ఇక్కడ 'ట్రాఫిక్ జామ్' నెలకొంటున్నప్పటికి, పురపాలక సంఘం గానీ పోలీస్ శాఖ గానీ నియంత్రణ చర్యలు తీసుకోకపోవడం పట్ల పలువురు విమర్శిస్తున్నారు. పరకాల పట్టణంలో 100 ఫీట్ల రోడ్లను విస్తరించినప్పటికీ కేవలం 50 ఫీట్ల అంబాల రహదారి, హుజురాబాద్ రహదారి, హన్మకొండ రహదారి తోపుడు బండ్ల వారితో నిత్యం మారుతునా పాలకులు తీసుకున్న చర్యలు శూన్యం. ముఖ్యంగా పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి హుజురాబాద్‌కు వెళ్లే రహదారిలో తోపుడు బండ్ల వద్ద ఖరీదు దారులు పైనే వాహనాలు నిలిపివేయడంతో పాదాచారులకు, ఇతర వాహనదారులకు అనునిత్యం ఇబ్బందులకు గురి అవుతున్నారు. తోపుడుబండ్లతో కలుగుతున్న అవస్థలపై పలుమార్లు ఆరోపణలు వచ్చినా సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. అసలే బస్సు స్టేషన్ చౌరస్తా సెంటర్‌లోనే దర్గా ఉండడంతో ఆ ప్రాంతంలో రహదారి ఇరుకుగా ఉంటుంది. ఆ ప్రాంతంలోనే నడి రోడ్డుపై తోపుడుబండ్ల వారు వ్యాపారం చేయడంతో ఆ రహదారుల్లో అద్దె తీసుకొని షాపులు నిర్వహించుకుంటున్న వారు నష్టాల పాలవుతున్నారు. ఎలాంటి అద్దెలు లేని తోపుడు బండ్ల వారు వేలాది రూపాయల వ్యాపారం చేసుకుంటూ దౌర్జన్యకరంగా వ్యవహరిస్తున్నారని ఆయా షాపుల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు పురపాలకులు అటు పోలీస్ శాఖ అధికారులు దీనిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అనేకులు ఉంటున్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలు

**నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

నర్సంపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత దేశ స్వర్గీయ ప్రధాని ఐటి విప్లవానికి ఆధ్యులు రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ నవభారత నిర్మాత యువతకు స్ఫూర్తి ప్రధాన తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం ప్రాణాలర్పించిన అవిశ్రాంత వీరుడు సాంకేతిక విప్లం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాధులు వేసిన ధీరుడు దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ అని అన్నారు. తన తండ్రి ఆశయాల కోసం దేశ ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తున్న రాజీవ్‌గాంధీని ప్రధాని చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి, సీనియర్ నాయకులు ములుకల సాంబయ్య, గంధం నరేందర్, గాజుల రమేష్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ ఉపాధ్యక్షులు జూలపల్లి రాజేశ్వరరావు, పంబి వంశీకృష్ణ, వేముల సారంగం, కాట రఘు, పట్టణ కార్యదర్శులు చిప్ప నాగ, చింతల క్రాంతిరెడ్డి, పట్టణ ఓబీసీ ప్రధాన కార్యదర్శి నాడెం నగేష్, పట్టణ ఓబీసీ ఉపాధ్యక్షులు ఓర్సు సాంబయ్య, వార్డు ముఖ్య నాయకులు దండెం రతన్‌కుమార్, 8వ వార్డు అధ్యక్షులు గిరగాని రమేషన, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కుమార్‌రెడ్డి, 14వ వార్డు అధ్యక్షులు డిష్‌బాబా, 17 వ వార్డు ప్రధాన కార్యదర్శి గుర్రపు వెంకన్న, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, 22వ వార్డు యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దేశి సాయిపటేల్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో..**

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యాన్ని, 18 సంవత్సరాల యువకులకు ఓటు హక్కు కల్పించిన ఘనత రాజీవ్‌గాంధీకి చెందుతుండుదన్నారు. ఆధునిక భారతానికి పునాధులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి, ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికి దేశానికి చేసిన సేవలను ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గౌ.లక్ష్మణ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాదాటి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, మూసిన శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సింగం ప్రశాంత్, నాగారం మాజీ సర్పంచ్ బిక్షం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సముద్రాల కనకయ్యా, వార్డు సభ్యులు, పొలిశెట్టి భాను ప్రకాష్, ఈదునూరి దీలీప్, నాయకులు బక్కి నరేష్, మహేందర్, గంధం రామారావు, రాము, సంగాని వెంకన్న, సుధాకర్, నరసింహారెడ్డి, కుదురు సాంబయ్య, నాగయ్య, ప్రశాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో..**

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ స్వర్గీయ ప్రధాని ఐటి విప్లవానికి ఆధ్యుడు రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలను దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నవ భారత నిర్మాత యువతకు స్ఫూర్తి ప్రధాన తన చివరి ఊపిరి ఉన్నంత వరకు దేశం కోసం ప్రాణాలర్పించిన అవిశ్రాంత వీరుడు సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలలో పోటి పడే విధంగా పునాదులు వేశాడన్నారు. దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చెనూ్రఇ కిరణ్‌రెడ్డి, మాజీ



వైస్ ఎంపిని అనుముల రాజిరెడ్డి, వలస రామ్మూర్తి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు నరిగె ప్రవీణ్, ఉపసర్పంచ్ బుడుగొండ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అంద్రు రత్నాకర్‌రెడ్డ, ఉపాధ్యక్షులు మాటేటి రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో..**

భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దె రమేష్, ఆవుల రాములు, మోహన్‌నాయక్, కోరె కుమారస్వామి, బొంత సారయ్య, చిట్టె లింగయ్య, జోరు వీరయ్య, చెవ్వ వెంకన్న, హంస భద్రయ్య తదితరులు ఉన్నారు.

**నల్లబెల్లిలో..**

దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి రాజీవ్‌చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పండ్ల పంపిణి కార్యక్రమం చేపట్టడంతో పాటు ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండిన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు రాజీవ్ గాంధి అని ఆయన గుర్తు చేశారు. సమాచార పౌర సంబందాలను బలోపేతం చేసింది సైతం రాజీవ్‌గాంధీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చార్ల శ్రీజవారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్‌గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బావ్‌సింగ్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్, మామిండ్ల కొమురెల్లి, బేతి భరత్, పోశాలు, కొమురయ్య, రాజు, శంకర్ పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ కార్యవర్గ ఎన్నిక

**నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**



తెలంగాణ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ఆదివారం జరిగింది. ఈ ఎన్నికలో యూనియన్ అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన చుక్క శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డి ప్రశాంత్‌లను యూనియన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటణలో తెలిపారు. కోశాధికారిగా నదునూరి మహేందర్, ఉపాధ్యక్షుడుగు బొట్ల రాజు, సహాయ కార్యదర్శిగా బొట్ల సాంబయ్య, ముఖ్య సలహాదారుగా గొడిశాల నరేష్, గౌరవ అధ్యక్షులు జరుపుల నారాయణసింగ్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చుక్క శ్రీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బలపరిచి మండల అధ్యక్షునిగా ఎన్నిక చేసిన యూనియన్ సభ్యులకు పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేశారు. యూనియన్ బలోపేతానికి తనవంతు సహాయ సహకారాలు అన్నివిధాలుగా అందిస్తానని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితురాలిని పరామర్శించిన మదన్‌కుమార్

**నల్లబెల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త**



మండల కేంద్రానికి చెందిన పిట్టల సుదర్శన్ భార్య సుజాత డెంగ్యూ వ్యాదితో వరంగల్ పట్టణంలోని సంరక్షణ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆ బాదితురాలిని కాకతీయ యూనివర్సిటి పాలకమండలి సభ్యులు డా.గుండాల మదన్‌కుమార్ పరామర్శించడంతో పాటు బాదితురాలుకు మనోధైర్యాన్ని తెలియజేశారు. అనంతరం స్థానిక వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆయన కోరారు. బాదితురాలికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. వీరివెంట బీసీ సంఘాల నాయకులు సాంబయ్య తదితరులు ఉన్నారు.




## నెక్కొండ ఎస్టీ సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

– ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్



**నెక్కొండ, ఆగస్టు 20, ప్రభాతవార్త**

నెక్కొండ ఎస్టీ సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోతు వినోద్‌కుమార్ అన్నారు. ఆదివారం నెక్కొండ మండలంలో ఉన్నటువంటి ఎస్టీ హాస్టల్‌ను సందర్శించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో నూతన జాతీయ విద్యా విధానంపై అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని అన్నారు. అలాగే హాస్టల్‌లో సరైన వాష్ రూములు లేవని, అలాగే హాస్టల్‌కి త్రాగునీరు సౌకర్యం కల్పించాలని అదేవిధంగా మినరల్ వాటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా వచ్చే త్రాగునీటిలో వర్షాలు పడటం వలన అందులో నుండి మురికి నీరు వస్తుందని విద్యార్థులు వాపోయారు. అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే కాస్మోటిక్ చార్జిలు సరిపోవడం లేదని కాబట్టి పెరిగిన ధరలకు అనుగుణంగా కాస్మొటిక్ చార్జిలను పెంచాలని అన్నారు. అదేవిధంగా విద్యార్థులు హాస్టల్ నుండి మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలకు చేరుకోవాలంటే చాలా దూరం ఉండటం వలన పాఠశాలకు నడుచుకుంటూ వెళ్లే సరికి చాలా ఆలస్యం అవుతుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోలన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. బానోతు ప్రవీణ్, బానోతు మహేష్, అనిల్ రాజకుమార్, అశోక్, తరుణ్, సురేష్, సాగర్, మదు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో లబ్ధి కోసమే జీవోల జారీ

**చెన్నారావుపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**

ఎన్నికలు సమీపిస్తున్నందన హడావుడిగా జీవోలు జారీ చేయడం కేవలం రాజకీయ లబ్ధికోసమే అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఖాల వట్టెవాగుపై చెక్ డ్యాములు వంతెనలు నిర్మాణం కోసం జీవోలను ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరన్నారు. తొమ్మిదేండ్లుగా చేసిన పనులు కేవలం రెండు నెలల్లోనే చేస్తారా...! అన్నారు. ఈ ప్రాంతంలోని రైతుల ఓట్లు కోసమే ఇలా చేస్తున్నారన్నారు. అంతేగాక దళితబందుతో ప్రభుత్వం దళితులను మోసం చేస్తుందన్నారు. ఒక యూనిట్‌కు ఒకరికి ఇవ్వాల్సింది పోయి ఐదుగురికి ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన పేద పేద దళితులకు ఒక్కొక్కరికి ఒక యూనిట్ మంజూరి చేయాలన్నారు. ఇలా ఎన్నికలు సమీపిస్తుండగా వివిధ పథకాల పేరుతో ప్రజలను ప్రలోభాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతోనే ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు నర్సయ్యగౌడ్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మండల ఉపాధ్యక్షులు రమేష్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దె రమేష్, ఆవుల రాములు, మోహన్‌నాయక్, కోరె కుమారస్వామి, బొంత సారయ్య, చిట్టె లింగయ్య, జోరు వీరయ్య, చెవ్వ వెంకన్న, హంస భద్రయ్య తదితరులు ఉన్నారు.



# ములుగులో రాజీవ్ గాంధీ జయంతి

**ములుగు పట్టణ అధ్యక్షుడి చింతనిప్పుల బిక్షపతి అధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ**



ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త : ములుగు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొదట రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు ములుగు ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆదర్శనేత అని, దేశంలో ప్రపంచతో పోటి పడటంలో రాజీ గాంధీ పునాదులు వేశారని, 18 ఏండ్లకే ఓటు హక్కు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. అంతే కాకుండా గ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు ఇచ్చింది కూడా రాజీవ్ గాంధీనే అని, టెక్నాలజీ పరిచయం చేసింది కూడా ఆయనే అని తెలిపారు. దేశ వ్యాప్తంగా తాగునీరు ఇవ్వాలని విజనరీ ఉన్న నేత రాజీవ్ గాంధీ అని, ఇప్పటి వరకు ఇలాంటి ఆలోచన ఎవరు చేయలేదని పేర్కొన్నారు. మొబైల్ ఫోన్ పరిచయం చేసింది కూడా రాజీవ్ గాంధీ అని, అస్సాం, తమిళనాడులో అలజడులు సమైక్యత కాపాడారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యాసం రవి కుమార్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడి శెట్టి కోటి, బీసీ సెల్ మండల అధ్యక్షులు పొదాల ఓం ప్రకాష్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకరయ్య, చక్రపు రాజు, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మౌలానా, గండె శ్రీను, జాఫర్, సలీం, ముకిద్, జగ్గాని రఘువీర్, గాదె రాజు, ఒరుగంటి అనిల్, కృష్ణ, బొమ్మగాను ప్రభు పాల్గొన్నారు.

# జగమెరిగిన జగదీష్‌కు ప్రజల దీవెనలు

**-అడుగు అడుగునా ప్రతి పల్లెలో జయంతి ఉత్సవాలు -ప్రజల గుండెల్లో నిలిచిన ప్రగతి పనులు -మండల కమిటీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య**



మేడారం, ప్రభాతవార్త : ములుగు జడ్పీచైర్మన్‌గా పనిచేసిన కుసుమ జగదీష్ జన్మదిన వేడుకలను తాడ్వాయి మండల కేంద్రంలో మేడారం ఏరియాలో నార్లాపురంలో లింగాల గ్రామపంచాయతీ, నార్లపురం క్లస్టర్‌లో అంగరంగవైభవంగా నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ .. టీఆర్ఎస్ పార్టీ తరుపున జిల్లా అధ్యక్షుడుగా, ములుగు ఇంచార్జ్‌గా, జడ్పీచైర్మన్‌గా పనిచేస్తూ పల్లెప్రగతికి పట్టం కట్టి అభివృద్ధికి పెద్దపీట వేశారని ఆయన సేవలను కొనియాడారు. కుసుమ జగదీష్ అకాల మృతిచెందడం ప్రజల్లో ఆయన లేకపోవడం చాలా లోటుగా ఉందన్నారు. జిల్లా ప్రజలే జగదీష్ పనులను ఆయన అభివృద్ధి సేవలను మర్చిపోలేకపోతున్నారని అన్నారు. ములుగు జిల్లాలోని ప్రతి గ్రామంలో జగదీష్ 47వ జయంతి ఉత్సవాలను జరుపుకున్నారు. మండలంలోని ప్రతి ఆరోగ్య కేంద్రంలో, ప్రతి సబ్ సెంటర్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకుడు సామ నాగమ్మ, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, మండల అదికార ప్రతినిధి ఆలేటి జైపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు మైపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు పత్తిగోపాల్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు దాగల సలేందర్, మాజీ మండల ప్రెసిడెంట్ బందారు చంద్రయ్య, సీనియర్ నాయకులు సల్లూరి లక్ష్మయ్య, ఆత్మకమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య, సంజీవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గోవిందరావుపేటలో ఘనంగా కుసుమ జగదీష్ 47వ జయంతి వేడుకలు



గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట మండల కేంద్రంలోని మండల అధ్యక్షులు సూరపనేని సాయిబాబా ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారులు, దివంగత నేత, ములుగు జిల్లా మొదటి జిల్లా పరిషత్ చైర్ పర్సన్, బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ 47వ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేసి నివాళులర్పించి, ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సూరపనేని సాయిబాబాలు మాట్లాడుతూ.. ములుగు జిల్లా అభివృద్ధి ముందుండి నడిపించిన నాయకుడు, ఉద్యమ కాలం నుండి కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్ర సాధనలో అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి కుసుమ జగదీష్ అన్నారు. జిల్లా, పార్టీ అభివృద్ధిలో చురుకుగా ఉండే జగదీష్ మరణం పార్టీకి, జిల్లా ప్రజలకు తీరని నష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహా నాయక్, పృధ్విరాజ్ ఉట్ల, గోవిందరావుపేట మీడియా కోఆర్డినేటర్, ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాస్‌రావు, ఎండి.బాబర్ మండల కోఆప్షన్ సభ్యుడు, మోహన్ రాథోడ్ గోవిందరావుపేట సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, చుక్క గట్టయ్య, గోవిందరావుపేట మండల ఉపాధ్యక్షులు, పస్రా గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ వల్ల ప్రమాదానికి గురవుతున్న మహిళలు

**-పట్టించుకోని నేషనల్ హైవే అధికారులు**

గోవిందరావుపేట ప్రభాతవార్త: గోవిందరావుపేట గ్రామంలో 163వ జాతీయ రహదారిపై మధ్యలో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్, స్తంభాలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇద్దరు మహిళలు ప్రమాదనికి గురయ్యారు. గ్రామంలో సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు వెలిగే లైట్‌లకు ప్రసారమయ్యే కేబుల్ వైర్ ఇన్సులేషన్ పోయి బాడీ షార్ట్‌సర్క్యూట్ అయ్యి కరెంట్ పోల్స్‌కి దానిని ఆనుకొని ఉన్న డివైడర్ మధ్యలో వేసిన రేకులకు విద్యుత్ షార్ట్ అయ్యి, స్తంభాలను మధ్యలో ప్రసారమయ్యే, కేబుల్‌కు పై కప్పు లేకపోవడంతో వర్షం నీరు పోయి ఇన్సులేషన్ పోవడం వలన, వైర్లు తడిసి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవుతుంది. ఈ ప్రమాదాన్ని గమనించిన గ్రామ పంచాయితీ వారు విద్యుత్ నిలిపివేశారు. వెంటనే విద్యుత్ అధికారులు, నేషనల్ హైవే అధికారులు ఈ సంఘటనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, తొందరగా నాణ్యమైన కేబుల్ వైర్ వేసి ప్రజలు ప్రమాదాల బారీన పడకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.





## ములుగు వార్త

# జిల్లాను అభివృద్ధి చేసిన మహనీయుడు జగదీశన్న

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి**



వెంకటాపూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త : ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిన మహనీయుడు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ములుగు జడ్పీ చైర్మన్ కీ.శే కుసుమ జగదీశన్న అని వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి అన్నారు. ఆయన 47వ జయంతిని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ మలిదశ ఉద్యమకారుడు జిల్లాలో అందరికీ సుపరిచితుడు స్నేహశీలి, మృదు స్వభావి జగదీశన్న అని ఆయన తెలిపారు. ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లి పంచాయతీ రాజ్ విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోనే మూడవ స్థానంలో నిలబెట్టిన చిరస్మరణీయుడని ఆయన అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూసిన ఆయన మన మధ్య లేకపోవడం విచారకరమని ఆవేదన చెందారు. వెంకటాపూర్ మండల ప్రజల పక్షాన ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పిస్తున్నానని రమణారెడ్డి తెలిపారు.

# డ్రైనేజీ నీళ్లతో వ్యాధుల పాలవుతున్న ప్రజలు

**మురుగు నీరును తొలగించాలని వినతి**

**ములుగు గణేష్ కాలనీలో ప్రజల అవస్థలు**



**ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి**

ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త : ములుగు జిల్లా కేంద్రం బస్టాండ్ వెనుక గణేష్ కాలనీలో మురుగు నీరు నిలువ ఉండటం వలన ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్ రవి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ నీళ్లు అంతా కాలనీలో నిల్వ ఉండటం వలన అక్కడ ఉన్న ప్రజలు ఎన్నో సార్లు సర్పంచ్‌కు తెలియజేసిన ఇప్పటి వరకు పట్టించుకోవడం లేదన్నారు. నీరు నిలువ కారణంగా ఇళ్లలోకి పాములు, తేళ్లు వస్తున్నాయని దీనితో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. డ్రైనేజీ నీటి కారణంగా దోమలు, ప్రబలి ప్రజలు డెంగ్యూ, మలేరియా జ్వారాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కాలనీ వాసుల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ కాలనీ గ్రామస్తులు చింతల రవి, రమేష్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు జెండా ఉంది కాని 'ఎజెండా' లేదు: ఎమ్మెల్యే



**నర్సంపేట, ఆగస్టు 20, ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలకు జెండాలు ఉన్నాయే తప్పా కార్యక్రమాలు నిర్వహించడానికి ఎజెండా లేదని స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బిజెపి పార్టీ నుంచి ఇటీవల బహిష్కరణకు గురైన రాణా ప్రతాప్‌రెడ్డి తన అనుచరులతో తిరిగి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యే అయిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా అభివృద్ధి చేశానన్నారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే నియోజకవర్గ ప్రజలు నేరుగా తనను అడుగవచ్చన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎలాంటి పథకాలు అమలు అవుతున్నాయో ఇతర పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలకు కూడా అన్ని పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎటువంటి సమస్య వచ్చినా రాజకీయాలను పక్కనపెట్టి సహాయం చేయడానికి 24గంటలు అందుబాటులో ఉంటానన్నారు. నర్సంపేటలో ప్రతిపక్షాలకు చోటు లేదని కేసిఆర్ కేటిఆర్ నాయకత్వంలో పార్టీలకతీతంగా అన్ని రంగాలలో సంక్షేమ పథకాలు అందించామన్నారు. ప్రతిపక్షాలకు జెండా ఉంది కాని ఎజెండా లేదన్నారు. రాజకీయాల కోసం ప్రతిపక్ష నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానన్నారు. రాభోయే ఎన్నికల్లో యువత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 80 శాతం పూర్తి చేశానని గతంలో పోటీ చేసి గెలిచిన నాయకులు చేయలేని పనులను నేను ఒకేసారి ఎన్నికై చేశానన్నారు. 20 ఏండ్లుగా రాజకీయం చేసిన నాయకులు ఏ హామీలతో ప్రజల ముందుకు వస్తారని ప్రశ్నించారు. రాభోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో లక్ష మెజారిటీతో గెలుస్తానని అన్నారు. ఈ సందర్భంగా 2500 మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణగౌడ్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, రైతు సమన్వయ సమితి రాష్ట్ర సభ్యులు రాయిడి రవీందర్‌రెడ్డి, గుంటి కిషణ్, ప్రకాష్‌రావు, నామాల సత్యనారాయణ, ఊడ్గుల ప్రవీణ్, దార్ల రమాదేవి, గోనె యువరాజు, డా.లెక్కల విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హన్మంతపూర్‌లో అసైన్డ్ భూములు నీ పేరుమీదాకు ఎలా..

**కూతురు నిజాయితి మెచ్చుకున్నవు సరే మళ్ళీ ఎందుకు కేసు పెట్టినవు**

**జనగామ ప్రజలకు నేటికి కనీస వసతులు లేవు..**

**ఈసారి బీఆర్ఎస్‌ను ప్రజలు ఇంటికి పంపుతారు..**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

**ప్రభాతవార్త, జనగామ ప్రతినిధి, ఆగస్టు 20:**
హన్మంతపూర్‌లో 70శాతం అసైన్డ్ భూములు రాత్రికి రాత్రే నిపేరుమీదాకు ఎలా రిజిస్ట్రేషన్ అయ్యాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ప్రశ్నించారు.ఆదివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు..భూ ఆక్రమణాలు తప్ప ప్రజలకు ముత్తిరెడ్డితో జరిగిన మేలు ఏమిలేదని,నర్మెట్ట మండలం హన్మంతపూర్ గ్రామంలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి 70శాతంకు పైగా అసైన్డ్‌కు చెందిన భూములను రిజిస్ట్రేషన్ చేసుకొవడం, చేర్యాల మునీపాలిటిలో ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తనబిడ్డకు తెలియకుండా చెరువుకట్ట వద్ద ఉన్నా భూమి రిజిస్ట్రేషన్ చేయగా ఆభూమిని ముత్తిరెడ్డి కూతురు తుల్జాభవాని స్థానిక ప్రజలకు అప్పగించడం జరిగిందని ఇటువంటి భూఅక్రమణ ఎమ్మెల్యే జనగామ ప్రజలకు అవసరం లేదని ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్నారని వాపోయారు.అలాగే చేర్యాలలో భూమిని మున్సీపల్‌కు అప్పగించిన బిడ్డను మెచ్చుకున్న ముదురోజులకే బిడ్డపై కోర్టులో కేసు ఎందుకు వేశావని అంటూ ముత్తిరెడ్డిని ప్రశ్నించారు.జనగామలో ప్రజలకు సరైన రోడ్లు, వసతులు లేవని ప్రజలు రెండు సార్లు గెలిపించి విసిగిపోయాని అన్నారు.ఇకరాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు జరుగుతుందని,జనగామ నియోజకవర్గంలోనూ బీఆర్ఎస్ పార్టీని ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నరని కొమ్మూరి అన్నారు.అలాగే ప్రజలకు ఇకతను ప్రజా నాయకుడిగా 24గంటల పాటు అందుబాటులో ఉండటం జరుగుతుందని సూచించారు.వచ్చే ఎన్నికల్లో ప్రజలు అశీర్వాదించాలని కొరారు.తనకు ఉన్నతమైన పదవిని అందించిన కేంద్ర, రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా నేతలకు కృతజ్ఞతలను తెలిపారు.కార్యక్రమంలో మాజీ మున్సీపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సుధాకర్‌గౌడ్, నర్సింగరావు, జిల్లా నాయకులు సిద్దారెడ్డి, ఉడత రవి,మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్ యాదవ్,ధర్మ గోవర్ధన్ రెడ్డి, కమలాకర్, వెంకటేష్, విజయలక్ష్మి, అండాలు, సక్కుబాయ్, ప్రకాష్, కళ్యాణ్ ఉన్నారు.



# శిథిలమైన కల్వర్టును పట్టించుకోండి



**గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త**
వాగు వరదకు మట్టికొట్టుకుపోయి శిథిలమైన కల్వర్టు రోడ్డును మరమ్మతులు చేయించకుండా అలాగే వదిలేసిన పరిస్థితి మండలంలోని చకృతండా-బొల్లెపెల్లి గ్రామాల మధ్య నెలకొని ఉంది. ఫలితంగా ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలు, ఇతర వాహనాల రాకరపోకలకు ఇది ఇబ్బందికరంగా మారింది. కల్వర్టు కొట్టుకుపోయి ఇబ్బందిగా మారిన విషయం అధికారులకు తెలిసి కూడా దానికి పునరుద్దరణ పనుల దిశగా ధృష్టి సారించకపోవడం విచారకరమని ప్రజలు వాపోతున్నారు. గూడూరు మండలంలోని బొల్లెపెల్లి-చకృతండా రహదారిపై ఉన్న పాకాల వాగు వద్ద నాలుగేళ్ల క్రితం వంతెన నిర్మించారు. బొల్లెపెల్లి మార్గంలో వంతెనకు ఇవతల పక్క వరద నీటి ప్రవాహంతంతో తొలుత రోడ్డు కొట్టుకుపోయిన క్రమంలో అక్కడ ఒక కల్వర్టు నిర్మించారు. కాగా ఇటీవల కురిసిన ఎడతెరెపిలేని భారీ వర్షాలకు పాకాల వాగు ఉధృతి బాగా పెరిగి వంతెనలపై నుండి కూడా పొంగి ప్రవహించిన విషయం తెలిసిందే. అదే సమయంలో ఇక్కడ కూడా వాగు వరద నీటి ధాటికి కల్వర్టు వద్ద రోడ్డు కొట్టుకుపోయింది. కల్వర్టు భాగంలో కూడా రోడ్డు శిథిలంగా మారింది. దీంతో కల్వర్టు భాగం గోతుల మయంగా మారగా దాని ముందు రోడ్డుపై గొయ్యి ఏర్పడింది. దీని వల్ల ఈ రోడ్డుపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. కాగా సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు దీనిపై ధృష్టి సారించకపోవడం వల్ల నెల రోజులుగా ఈ సమస్య అలాగే ఉండిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టు వద్ద కొట్టుకుపోయిన రోడ్డు పునరుద్దరణ పనులకు చర్యలు చేపట్టాలని ఆ పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# నేటి పోలీస్ ప్రజా దివాస్ రద్దు..

**జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**
నేడు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం అనివార్య కారణాలతో రద్దు చేస్తున్నట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఫిర్యాదుదారులు ఎవరు తమ ఫిర్యాదులను అందజేసేందుకు జిల్లా కార్యాలయంకు రావద్దని ఎస్పీ కరుణాకర్ తెలిపారు.

# ములుగులో ఘనంగా జగదీశన్న జయంతి వేడుకలు

**జగదీశన్న ఆశయ సాధనకు కృషిచేద్దాం**

**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవింద్ నాయక్**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్**





**ములుగు, ఆగస్టు 20, ప్రభాతవార్త :**
ములుగు మాజీ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ములుగు జడ్పీ చైర్మన్ దివంగత కుసుమ జగదీశన్న 47 వ జయంతి వేడుకలు ములుగు జడ్పీ కార్యాలయం ముందు బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లంపల్లి లో జగదీశన్న నివాసం వద్ద ఏర్పాటు మల్లంపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి జగదీశన్న జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే కుసుమ జగదీశన్న సమాధి వద్ద పూలమాల వేసి పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. ఆ తరువాత ములుగు జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో పార్టీ నాయకులు కార్యకర్తలు జగదీశన్న కుటుంబ సభ్యులతో కలిసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ ఉద్యమ కాలం నుండి కేసిఆర్ నాయకత్వంలో స్వరాష్ట్ర సాధనలో అనేక కార్యక్రమాలు చేపట్టిన వ్యక్తి జగదీశన్న అని, ఆయన మరణం మనందరికి బాధాకరం అని ఆవేదన చెందారు.

ఉద్యమ కెరటం జగదీశన్న సేవలను గుర్తించిన సిఎం కెసిఆర్ ఆయనను ములుగు జడ్పీ చైర్మన్ గా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నియమించారని ఆయన తెలిపారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కోగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ శీలం మధు, డిసిసిబి డైరెక్టర్ మాడ్గుల రమేష్, వైస్ ఎంపీపీ ఊర విజయ లక్ష్మీ విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ గొర్రె సమ్మయ్య, ములుగు పీఏసీఎస్ డైరెక్టర్ బైకాని సాగర్, సర్పంచులు దాసరి రమేష్, మోరె రాజయ్య, మధ్యవేని రాములు, వెంకటస్వామి, లతానర్సింగరావు, రాజయ్య, ముడతనపల్లి మోహన్, ఆదిరెడ్డి, కూరేళ్ల రామాచారి, అంతటి రాము, నర్రా భద్రయ్య, డా. అమర్ సింగ్, కవ్వంపల్లి బాబు, గ్రామశాఖ అధ్యక్షులు చిట్టిబాబు, శ్రీను, గణపతి, నాజర్, ఖాసిం, కార్తిక్, లింగమూర్తి, నగేష్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ కార్యకర్త కాషాయపు దళం సైనికుడే

## రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయం జెండా ఎగురవేయాలి

## యుపి బరేలి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్

**వరంగల్ ఆగష్టు 20 ప్రభాతవార్త:**

తెలంగాణాలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాల్సిన అవసరం ఉందని ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం బరేలి కంటోన్మెంట్ శాసనసభ్యులు సంజీవ్ అగర్వాల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పులో ఆదివారం పర్యటించారు. అనంతరం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన భారతీయ జనతా పార్టీ విస్తృత స్తాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభ్యుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఇంటికి వెళ్లి తెలియ జేయాలని ఎమ్మెల్యే బరిలో ఎవరు నిలిచినా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. బూతు స్థాయిలో ప్రతీ కార్యకర్త గెలుపే అక్ష్యంగా పని చేయాలని కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని ప్రజలకు తెలియ జేయాలని సూచించారు. బిజెపి పార్టీ కుటుంబ పార్టీ కుటుంబ పార్టీ కాదని రాజకీయంగా ఎదగడానికి అవకాశాలు విస్తృతంగా వస్తాయని సిద్ధాంతలకు కట్టుబడి పనిచేయాలనీ అన్నారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలి కంటోన్మెంట్‌లో సుమారు 30శాతం మైనారిటీ ఎస్సీ ఓటుర్ల ఉన్న నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలిచానని అన్నారు. బిజెపి వైపు దేశాలు చూస్తున్నా యని కులాలకు మతాలకు అతీతంగా సబ్బండ వర్గాలు ఆధారిస్తున్నాయని పార్టీ ఆదేశాలు చిత్తశుద్ధితో పని చేస్తే పదవులు గెలుపులు అవ్వే వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు, రత్నం సతీష్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, తూర్పు కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్త, రాష్ట్ర నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్వర్, మాదాసు రాజు, జిల్లా పదాదికారులు,పలు మోర్చాల నాయకులు,డివిజన్ల నాయకులు పాల్గొన్నారు.



# మానవత్వానికి మారుపేరు సేవకు చిరునామా ఆర్యవైశ్యులు

## వైభవంగా ఆర్యవైశ్య మిత్రబృందం, నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

## వాసవిక్లబ్ భవనానికి 500 గజాలు, 25లక్షల అందిస్తా

## అందరిని కంటికి రెప్పలా కాపాడుకునే జిమ్మేదారినాది

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

ఆర్యవైశ్య మిత్రబృందం ఉమ్మడి వరంగల్ జిల్లా నూతనకార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ సందర్భంగా పోస్టాఫీస్ సమీపంలోని రాధకృష్ణ గార్డెన్స్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో ఆర్యవైశ్య మిత్రబృందం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుగా దుబ్బ శ్రీనివాస్, కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి దొడ్డ మోహన్‌రావు 250 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన కార్యవర్గానికి ఎమ్మెల్యే నన్నపునేని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ కరోనా సమయం అలాగే నగరంలో వరదలు వచ్చినప్పుడు ఆర్యవైశ్య బృందం ముందుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారని మానవ సేవే మాధవ సేవగా పనిచేసే గొప్ప మానవత్వం గల వారు వైద్యులుగా ఆయన కొనియాడారు. ముఖ్యంగా వైద్య కార్పొరేషన్ విషయంలో ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది దేశాయిపేటలో ఆర్యవైశ్యమిత్ర బృందం వాసవి క్లబ్‌కు సంయుక్తంగా 500 గజాలు 25లక్షల రూపాయలు కేటాయిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. వరంగల్ ఎమ్మెల్యే మాట ఇస్తే అది శాసనమేనని నిరుపేద వైద్యులకు గృహాలోఖ్మ డబుల్‌బెడ్‌రూమ్‌లో ప్రాధాన్యత కల్పిస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ ప్రజలను ఎల్లవేళలా కంటికి రెప్పలా కాపాడుకునే జిమ్మెదారి నాదేనని ప్రజలకు అన్నమాట నిలబెట్టుకున్నప్పుడే నిజమైన ప్రజానాయకుడు అవుతాడని అన్నారు. అనంతరం 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్‌కుమార్తె సైనిక నూతన వస్త్ర పుష్పలంకరణ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహూకరించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్, చింతాకుల సునీల్, పోకల చందర్, ఆర్టీఏ మెంబర్ గోరుగంట్ల మనోహర్, ఆర్యవైశ్య బృందం, స్థానిక పెద్దలు, బిఆర్‌ఎస్ నాయకులు దాచపెల్లి సీతారాం ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌ను కలిసిన ఆటో ట్రాలీ యూనియన్

**వరంగల్ క్రైం ఆగష్టు 20 ప్రభాతవార్త:**

వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆదివారం తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జరుపుల వీరస్వామి ఆధ్వర్యంలో కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కుడికాల సురేష్, కె.అశోక్ కె.నరేందర్ వి.రమేష్, ఎం.నరేష్, వి.నాగరాజు, ఎం.కరుణాకర్ టి.రాజు ఎస్.సదానందం, కె.రాజేందర్, వినోద్ ఎం.శ్రీను ఎండి.నిజాం వి.శ్రీకాంత్ జి.సుధాకర్,జి.నితీన్ పాల్గొన్నారు.




# వరంగల్ మహానగరానికి కేటిఆర్‌చేయూత

## తక్షణ సహాయం కింద 250 కోట్లు

## వరద బాధితులకు అండగా ఉంటాం

**ప్రభాతవార్త- హన్మకొండ:**

హనుమకొండలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ చీఫ్విఇప్ దాస్యం వినయ్ భాస్కర్. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అకాల వర్షాల కారణంగా వాతావరణ మార్పుల కారణంగా వరంగల్ పట్టణంలో వరదల ఉధృతికి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. 2020 సంవత్సరంలో పెద్ద ఎత్తున వర్షం నమోదు కాగా నగరంలో లోతట్టు ప్రాంతాలు, ఆ ప్రాంతాల్లో ఉన్నటువంటి రోడ్లు, డ్రైనేజీలు, నాళాలు, ప్రాంతాలు, ఆ ప్రాంతాల్లో ఉన్నటువంటి రోడ్లు, డ్రైనేజీలు నాళాలు తెగిపోయాయని అన్నారు. అప్పుడు నగరాన్ని సందర్శించిన మంత్రి కేటీఆర్ తక్షణ సాయం కింద 20 కోట్లు తర్వాత 100 కోట్లు కేటాయించి నగరాభివృద్ధికి తోడ్పడ్డారని ఈ సందర్భంగా తెలిపారు. సంవత్సరంలో కురిసేటువంటి వర్షాపాతం ఒకే రోజున 275 మిల్లీ మీటర్ల వర్షాపాతం నమోదయిందని సమ్మయ్యనగర్, రామ్‌నగర్, జవహార్‌నగర్ వంటి కాలనీలు నీట మునిగాయని తెలిపారు. వరద ఉధృతికి తోతట్టు ప్రాంతాలు సైతం తీవ్ర ఇబ్బందులకు గురైన విషయాన్ని తెలుపుతూ స్థానికంగా ఉన్నటువంటి ప్రజాప్రతినిదులు మున్సిపల్ శాఖ అధిఆకరులు ఫైర్ అధికారులు పోలీస్ డిపార్ట్మెంట్ రెవిన్యూ డిపార్ట్మెంట్ నిరంతరం పర్యవేక్షించారని వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. వరద ఉధృతిని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కేసిఆర్, మంత్రి కేటిఆర్ సమీక్షించారని అన్నారు. భారీ వర్షాల కారణంగా వరంగల్ నగరంలో ముంపుకు గురైనటువంటి ప్రాంతాలను పరిశీలించిన పిదర క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి 1000 కోట్ల వరకు ఎస్టిమేషన్స్ పంపించగా తక్షణ సహాయం కింద నాలాల మరమ్మత్తులు, రోడ్డు, డ్రైనేజీల మరమ్మత్తుల కింద 250 కోట్లు ఇతర పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కేటాయించిన మంత్రి కేటిఆర్‌కు మున్సిపల్ కార్పొరేషన్ తరుపున, వరంగల్ నగర ప్రజల తరుపున ధన్యవాదాతలు తెలిపారు. జరిగిన నష్టానికి కేటిఆర్ దృష్టికి తీసుకు వెళ్ళినప్పుడు ఈ తక్షణ సాయం అందించారని అన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ చేయడం బాదాకరమని, వరదల సమయంలో మాట సహాయం ఓదార్పు చేయాల్సినటువంటి నాయకులు లేనిపోయి, అపోహాలు సృష్టించడానికి, ప్రజలను భయాందోళనకు గురి చేయడానికి సోషల్ మీడియా వేదికగా అనేక పోస్టులు పెట్టఆన్ని ఈ సందర్భంగా ఖండించారు. భద్రకాళి బండిపైన ఉన్న కట్ట తెగిపోయి నీరు రావడానికి కూడా రాద్ధాంతం చేసి అసభ్య ఆరోపణలు ప్రచారాలు చేశారని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్, కార్పొరేటర్లు అశోక్ యాదవ్, రంజిత్‌రావు, నాయకులు శివశంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.






# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**నడకూడ,ప్రభాతవార్త:**

మాజీ ప్రధాని,స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా పరకాల నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు నడికూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అద్యక్షుడు బుర్ర దేవేందర్‌గౌడ్ ఆద్వర్యంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ అతి పిన్న వయస్సులో భారతదేశానికి రాజీవ్‌గాంధీ ప్రధాని అయ్యారని భారతదేశాన్ని ఆదునీకరించడం,ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు,విదానాలకు ప్రవేశపెట్టారని అన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కలిగి ఉండాలని ఆ చట్టాన్ని చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత రాజీవ్‌గాంధీదన్నారు.ఈ కార్యక్రమంలో నడికూడ మండల ప్రధానకార్యదర్శి మలహాల్‌రావు,మండల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఈర్ల చిన్ని,కాంగ్రేస్ పార్గీ సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి, మండల యూత్ అద్యక్షుడు అప్పం కుమారస్వామి,గ్రామ నాయకులు, కార్యకర్తలు,తాళ్ళ నవీన్,బొట్ల రవిందర్, రవిందర్‌యాదవ్, ఎల్లయ్య, తాళ్ళపల్లి యుగెందర్, శ్రీకాంత్, శ్రీనివాస్, అనిల్, అరుణ్, రావుల సురేష్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటి రంగాన్ని పరిచయం చేసిన ఘనత రాజీవగాంధీకే దక్కుతుంది

## దేశ ప్రజలకు సుస్థిర పాలన అందించిన మహనీయుడు

## మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ

**వరంగల్ ఆగష్టు 20 ప్రభాతవార్త:**

సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే విధంగా పునాదులు వేసి దేశానికి ఐటి రంగాన్ని పరిచయం చేసిన ఘనత రాజీవగాంధీకే దక్కుతుందని కాంగ్రెస్ మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మరలీధర్ రావు అన్నారు. ఆదివారం భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండా సరేఖ మాట్లాడుతూ అతి పిన్న వయసులో ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థ వంతంగా సుస్థిర పాలన అందించిన రాజకీయ నాయకుడిగా చరిత్రకెక్కారని అన్నారు. ఐటి రంగం, సాంకేతిక విప్లవం, పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు ప్రభుత్వ రంగం టెలికాం కంపెనీలు, యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించిన ఘనం ఆయనకే దక్కుతుందని అన్నారు. రాజీవ్ గాంధీ సంస్కరణ ఫలితాలు మనం ఇప్పుడు అనుభవిస్తున్నా మని అభివృద్ధికోసం ఆఖరు రక్తపు బొట్టు వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# కడియం వద్దు రాజయ్య ముద్దు

## స్టేషన్‌ఘనపూర్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ర్యాలీ

ప్రభాతవార్త, స్టేషన్‌ఘనపూర్, ఆగస్టు 20;

మాకోద్దు కడియం శ్రీహరి రాజయ్యనే ముద్దంటూ ఘనపూర్‌వ్యాప్తంగా ఆదివారం బీఆర్ఎస్ నేతలు నిరసన ర్యాలీలు నిర్వహించారు.కడియం శ్రీహారికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వోద్దంటూ రాజయ్యకే ఇవ్వాలని డిమాండ్ చేస్తు గాంధీ విగ్రహాం వద్ద నిరసన ర్యాలీలు నిర్వహించారు.ఈమేరకు జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి మాట్లాడుతూ..ఆనాడు కాంగ్రెస్‌ప్రభుత్వంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే



రాజయ్య తన పదవికి రాజీనామ చేసి మలిదశ ఉద్యమంలో కేసీఆర్ వెంటే ఉన్న నాయకుల్లో రాజయ్య ఒకరని అన్నారు.రాష్ట్రం ఏర్పాటూ ఘనపూర్ అభివృద్ధికి సహకరించిన రాజయ్యకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం మండలంలో నిరసన ర్యాలీ చేపట్టారు.ఇందులో సర్పంచ్ సురేష్, ఎంపిటిసి గుర్రం రాజుతో పాటు తదితరులు ఉన్నారు.

## రాజీవ్ సేవలు చిరస్మణీయం

ప్రభాతవార్త,పాలకుర్తి, ఆగస్టు 20;



దేశానికి మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ సేవలు చిరస్మరణీయంగా ఉన్నాయని కాంగ్రెస్ నేతలు అన్నారు.ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి పురస్కరించుకుని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు నేతలు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులను అర్పించారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశానికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు వేలకట్టలేనివని కోనియాడారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి,నాయకులు మహేందర్‌రెడ్డి, భార్గవ్, భాస్కర్, ఐలేష్, రమేష్, నాగయ్య, ప్రభాకర్, చంద్రయ్య, ఎల్లయ్య, రఘు, వెంకన్న,ఆదినారాయణ, అంజయ్య, సోమేశ్వర్, దండయ్య, సురేష్, సంపత్ తదితరులు ఉన్నారు.

## యువకుడికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త, బచ్చన్నపేట, ఆగస్టు 20;



అనారోగ్యంతో బాదపడుతున్న ఓయువకుడికి బచ్చన్నపేట సర్పంచ్ వడ్లేపల్లి మల్లారెడ్డి ఆదివారం ఆర్థిక సహాయం అందించారు.మండలానికి చెందిన పెలమెల్లి బాలకిషన్ పీజీడీసీఏ, ఎంసీజే, ఎల్ఎల్‌బి వంటి ఉన్నత చదువులు చదువుకున్న యువకుడు బ్రెయిన్‌లో రక్తం గడ్డకట్టి పక్షపాతం వచ్చి ఇంటికే పరిమితమై యువకుడికి సర్పంచ్ మాల్లరెడ్డి తన వంతుగా ఆర్థికసహాయాన్ని అందించారు.అలాగే ఆయువకుడికి ప్రభుత్వం నుంచి ఏదైన చేయుతను అందించేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి, కామిడి శ్రీనివాస్‌రెడ్డి, కవ్వం కరుణాకర్ రెడ్డి, కక్కేర్ల రాజు, సిద్దులు, మధు, మల్లయ్య, సందీప్ ఉన్నారు.

## కొమురయ్య కుటుంబాన్ని పరమార్శించిన సర్పంచ్

ప్రభాతవార్త, చిల్పూర్ ఆగస్టు 20;



మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కంకటి కొమురయ్య ఆదివారం అనారో గ్యంతో మరణించగా సమాచారం తెలుసు కున్న గ్రామసర్పంచ్ ఏదునూరి రవీందర్ మృతుని కుమారులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు.సర్పంచ్ వెంట తెరాసా అధ్యక్షులు రచ్చ రవీందర్, వెంకటేశ్వర్లు, ఎం నర్సయ్య, గ్రామస్తులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు

ప్రభాతవార్త, రఘునాథపల్లి, ఆగస్టు 20;



మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో స్వర్గీయా మాజీప్రధాని రాజీవ్‌గాంధీ 79వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈమేరకు నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులును అర్పించారు.కార్యక్రమంలో గాదె మహేందర్‌రెడ్డి, ఎంపిటిసి పేర్ని ఉషా, రవి, కృష్ణ, కడారి రవి, రాజ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, జనగామ, ఆగస్టు 20;




మాజీ ప్రధాని స్వర్గియ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యలయంలో ఘనంగా నిర్వంచారు.ఈమేరకు జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులను అర్పించారు.కార్యక్రమంలో మాజీ మున్సీపల్ చైర్మన్ వేమళ్ళ సత్యనారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సుధాకర్‌గౌడ్, నర్సింగరావు, జిల్లా నాయకులు సిద్దారెడ్డి, ఉడత రవి,మేడ శ్రీనివాస్, బనుక శివరాజ్ యాదవ్, దర్మ గోవర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన లగడపాటి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:

మండలంలోని సంజయ్‌నగర్‌కు చెందిన భూక్యా ప్రకాష్ ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా ప్రముఖ వ్యాపార వేత్త కాశీ విశ్వనాథం మృతి వార్త తెలుసుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## తీజ్ వేడుకల్లో ఎడవల్లి కృష్ణ

చుంచుపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:



మండలంలోని చుంచుపల్లితండాలో జిల్లా కాంగ్రెస్ నాయకుడు కోటేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీజ్ వేడుకల్లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పాలొనగన్నారు. తండా ప్రజలు ఎడవల్లికి పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు నియమ నిష్టలతో పెళ్లికాని యువతులు ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. అనంతరం మహిళలతో కలిసి ఎడవల్లి నృత్యాలు చేశారు. బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, డాక్టర్ శంకర్ నాయక్, చుంచుపల్లి తండా మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## గౌతంపూర్ పంచాయతీలో గ్రామ కమిటీ సమావేశం

చుంచుపల్లి, ఆగస్టు 20 - ప్రభాతవార్త:

మండలంలోని గౌతంపూర్ పంచాయతీలో కొత్తగూడెం నియోజకవర్గం జనరల్ సెక్రటరీ టీఎన్ మూర్తి ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్ ముఖ్య అతిథిగా పాల్గొని సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో పెండింగ్‌లో ఉన్న గ్రామ కమిటలను త్వరితగతిన పూర్తి చేస్తామని, జిల్లాలోమాలవమానాడును బలోపేతం చేస్తామని, తద్వారా మాలలను చులకనగా చూసేటటువంటి రాజకీయ పార్టీలకు బుద్ధి చెపానతమని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వు నియోజకవర్గఆల్లో ఏ రాజకీయ పార్టీ అయితే మాలలకు పెద్దపీట వేస్తుందో, వారికి తమ మద్దతు ఉంటుందని అన్నారు. చెవుల బాలకృష్ణ, జిల్లా యువజన అధ్యక్షుడు నాగల్లి మధు, గుడివాడ రాము, రామవరం అధ్యక్షుడు దాసరి అశోక్, కార్తీక్, గుడిగంట కనకయ్య, అమృతరావు, ఓదేలు, సంపత్, రమేష్, లక్ష్మణ్, రాజలింగం, మహేష్, రాకేష్‌లు పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెలే కాంతారావు

కరకగూడెం,ప్రభాతవార్త:

ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు కరకగూడెం మండలంలో విస్తృతంగా పర్యటించి పలు బీటి రోడ్లకు శంకుస్థాపనలు చేశారు,ఆర్అండ్‌బీ రోడ్ తాటిగూడెం నుంచి గాంధీనగర్ వరకు సుమారు 1 కోటిరూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శుంకుస్థాపన చేశారు,వెంకటాపురం గ్రామ పంచాయితీలోని పాపాయిగూడెం గ్రామంలో సుమారు 3 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నిర్మించ నున్న బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది,పోలుకమ్మతోగు గ్రామం నుండి దోమెడ గ్రామం వరకు సుమారు 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.కరకగూడెం నుంచి మెట్టగూడెం వరకు సుమారు 2 కోట్ల 25 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

# గడపగడపకు 'గడల' సూపర్‌హిట్

**కొత్తగూడెం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

"అతడే ఒక సైన్యం... ఆయన జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు... తన సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత దగ్గరయ్యారు... తన పేరుతోనే ట్రస్టును ఏర్పాటు చేశారు... అందరికీ వైద్యం, విద్య, ఆరోగ్యం, ఉపాధి ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఒక్కడిగా మొదలైన ఆయన ప్రస్థానం ఇప్పుడు వేలాది మందికి చేరింది... తాను పుట్టి పెరిగిన ప్రాంతానికి ఏదో ఒకటి చేయాలనే



తపన... ఎన్నో ఒడిదుడుకులు... ఎక్కడికి వెళ్లినా... ఏం చేయాలని చూసినా ఎవరో ఒకరు అడ్డుపడే వారే... తాను సేవ చేయాలని చూస్తే... అందులో కూడా లొసుగులు చూపించి అడ్డుపుల్లలు వేసే వారే... అయినా ఆయన ఆగలేదు... నిరంతర శ్రామికుడిలా నడుం బిగించారు... అట్టడుగున ఉన్న వారి కోసం ఒక సైనికుడిలా కదిలారు... తాను వేసిన తొలి అడుగు ప్రజా సేవకే అనే ఒక మార్క్‌ను చూపించారు.... "గడల... కేరాఫ్ సేవా కార్యక్రమాలు" అనే స్థాయికి ఎదిగారు... ఎంతో పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్నారు... అయినా జీవితంలో ఏదో ఒక వెలితి ఉందని గ్రహించి కనీసం కార్పోరేట్ స్థాయి వైద్యం కూడా చేయించుకోలేని నిస్సహాయ స్థితిలో ఉన్న ప్రజల కోసం ఆయన కార్పోరేట్ ఆస్పత్రులనే పల్లెలకు పంపించారు. మెగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి అన్ని రకాల జబ్బులకు సరైన వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు... అంతటితో ఆగకుండా

- పెద్ద ఎత్తున గడలకు నిరాజనం పట్టిన జనం
- తొలిరోజు 23వ వార్డులో విస్తృత పర్యటన
- హారతులు ఇచ్చి ఆహ్వానించిన ఆడపడుచులు
- జనసంద్రంలా మారిన గడల పర్యటన

మెగా జాబ్‌మేళాను కూడా ఏర్పాటు చేశారు... ఇలా చెప్పుకుంటు పోతే ఆయన చేసిన సేవా కార్యక్రమాలు ఎన్నెన్నో ఉన్నాయి..."

**- గడపగడపకు 'గడల' సూపర్‌హిట్...**

ఆదివారం నాడు తొలిరోజు గడపగడపకు గడల కార్యక్రమం సూపర్‌హిట్ అయింది. గడపగడపకు గడల ఇంటింటికీ కొడుకులా నినాదంతో జీఎస్ఆర్ ట్రస్టు అధినేత, రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు ప్రారంభించిన కార్యక్రమం తొలిరోజు సూపర్‌హిట్ అయింది. సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



నిర్వహించారు. 23వ వార్డు సూర్యోదయ స్కూల్ తమ స్వగృహం నుంచి మేళతాళాలతో కార్యక్రమం ప్రారంభించారు. వార్డులో దారి పొడవునా ఇళ్ల వద్ద పలువురు మహిళలు ఎదురేగి గడలకు బొట్టు పెట్టి హారతులిచ్చి స్వాగతం పలికారు. కొందరు హారతి ఇచ్చి బొట్టు పెట్టి ఇంట్లోకి ఆహ్వానించి దీవించారు. ఓ అన్నలా.. ఓ కొడుకులా తమ తోడబుట్టినోడిలా ఆదరించారు. వార్డులో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొన సాగింది. గాయత్రి హాస్పిటల్‌లో డాక్టర్ అల్లూరి నాగరాజు వద్దకు వెళ్లి ఆయన పాదాలకు నమస్కరించి గడల శ్రీనివాసరావు దీవెనలు అందు కున్నారు. వారునడలో ఒకచోట చిన్న



పిల్లలు గడలకు హారతి పట్టి బొట్టు పెట్టి దీవించారు. అలాగే సీఎస్ మెమోరియల్ ఆస్పత్రిలో డాక్టర్‌ను కలిసి వచ్చారు. ఇలా గడపగడపకు వెళ్తూ అందరినీ గడల ఆకట్టుకున్నారు. గడల జిందాబాద్... గడల నాయకత్వం వర్ధిల్లాలి అంటూ జీఎస్ఆర్ యువసేన సభ్యులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతీ మహిళను అమ్మా... అక్కా... చెల్లి అంటూ పలకరిస్తూ గడలకు మహిళల్లో ఓ తోడబుట్టినోడుగా, ఓ కొడుకులా మహిళలు ఆదరించారు. దీవించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్ పటేల్, మోదుగు జోగారావు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపులకు 5057 ధరఖాస్తులు

- నేడు పాల్వంచలోని భద్రాద్రి ఆడిటోరియంలో లక్కీడ్రా
- పకడ్బందీగా డ్రా పద్ధతిన షాపుల కేటాయింపు
- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు
- విలేఖరుల సమావేశంలో జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య వెల్లడి

**కొత్తగూడెం క్రైం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:**

జిల్లాలో ఉన్న 88 మద్యం షాపులకు సంబంధించిన ధరఖాస్తుల టెండర్ల ప్రక్రియ ఈ నెల 4 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందని, మొత్తంగా జిల్లా వ్యాప్తంగా 5057 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా ఆబ్కారీ ఆధికారి జానయ్య వెల్లడించారు. స్థానిక ఆబ్కారీ శాఖ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. జిల్లాలో ఉన్న 88 మద్యం షాపులను రిజర్వేషన్ల వారీగా కేటాయింపులు చేశారని, వాటి కోసం వచ్చిన ధరఖాస్తులలో లక్కీ డ్రా ద్వారా కేటాయించి ఎవరైతే పేరు వస్తుందో వారికిమాత్రమే షాపులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. పాల్వంచలోని టీఎస్‌జెన్కో హౌసింగ్ కాలనీలోని భద్రాద్రి ఆడిటోరియంలో సోమవారం ఉదయం 11 గంటలకు లక్కీడ్రా ఉంటుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల సమక్షంలో ఈ కార్యక్రమం జరుగుతుందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం




జరిగిందన్నారు. ఇందులో భాగంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఎవరు ఎలాంటి గొడవలు, కొట్లాటలకు పాల్పడకుండా ఉండేలా చూస్తున్నామన్నారు. పారదర్శకంగానే ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. మద్యం షాపులకు ఎవరైతే ధరఖాస్తులుచేసుకున్నారో వారంతా తప్పక హాజరుకావాలని ఆయన సూచించారు.

## వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణ పనులకు రేగా కాంతారావు శంకుస్థాపన

**పినపాక నియోజక వర్గాన్ని సస్యశామలం చేస్తాం**
**ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే**
**సీఎం కేసీఆర్ లక్ష్యం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం చొప్పాల గ్రామ పంచాయతీలో సుమారు 18.6 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వట్టివాగు ప్రాజెక్టు నిర్మాణ పనులకు తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదివారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపా నియోజక వర్గాన్ని సస్యశామలం చేయడం కోసం సీఎం కేసీఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన రైతు పక్షపాతి అని ఆయన పేర్కొన్నారు.మండలాన్ని అన్నివిదాలుగా అభివృద్ధి చేస్తున్నానని ఆయన అన్నారు.తెలంగాణ ప్రభుత్వ సాగు,త్రాగునీరుకు అదిక ప్రాధాన్యం ఇస్తుందని వ్యవసాయం దండగ అన్నచోటే పండుగలా చేసి చూపిస్తున్నారని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతన్నలకు సర్కార్ అందిస్తున్న వరాలు రైతుబంధు,రైతులకు పంట పెట్టుబడి సాయం రైతుభీమా సౌకర్యంతో రైతులు అద్భుతాలు జరుగుతున్నాయని అన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ ఎమ్మెల్యే రేగా

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగు నింపాలని



సంకల్పంలో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలను ప్రవేశ పెట్టారని తెలంగాణ ప్రభుత్వ విప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.ఆదివారం కరకగూడెం మండలానికి చెందిన 13 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు ఎమ్మెలే అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబ్డిలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు.రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అబివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు.సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ దేశానికే మార్గదర్శిగా మారారని కొనియాడారు.పేదల సంక్షేమంకోసం రాష్ట్రప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక,కరకగూడెం సర్పంచ్ ఊకే రామనాథం,అధికారులు డిప్యూటీ తాసీల్దార్ సంధ్య, ఎంపీడీవో శంకర్,ఆర్ఐ షేక్ హుస్సేన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు సోమయ్య,వెంకట్‌రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవ స్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవా యిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, ప్రసాదం వితరణగావించారు.

## నేడు డ్రా పద్ధతిలో మద్యం షాపుల కేటాయింపు

**- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక ఆల**

*కొత్తగూడెం క్రైం, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఈ నెల 4 నుంచి 18వ తేదీ వరకు జిల్లాలోని 88 షాపులకు ధరఖాస్తులు స్వీకరించడం జరిగింది. మొత్తం 5057 ధరఖాస్తులు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆలయ తెలిపారు. ఆదివారం కేటీపీఎస్‌లోని భద్రాద్రి ఆడిటోరియంలో ఏర్పాట్లు పరిశీలించారు. 21వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు గెజిట్ సీరియల్ నంబర్ ప్రకారం డ్రా తీసే కార్యమ్రం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ధరఖాస్తు దారులు ఉదయం 9 గంటలకు భద్రాద్రి



ఆడిటోరియంకు చేరుకోవాలని తెలిపారు. డ్రా తీయడంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై ఆబ్కారీ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారీ డిప్యూటీ కమీ షనర్ జనార్థన్‌రెడ్డి, జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య, సీఐలు, ఎస్సై లు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# మధుసూదనాచారికే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

## -జిల్లాకేంద్రంలో టవర్ ఎక్కిన ముగ్గురు యువకులు





*భూపాలపల్లి రూరల్, ఆగష్టు 20, ప్రభాతవార్త*

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారికే రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలంటూ డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో గల టవర్‌ను ముగ్గురు యువకులు ఎక్కారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన మధుసూదనాచారి ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి దశలో భూపాలపల్లిని జిల్లాగా చేశారని, అలాగే భూపాలపల్లి నియోజకవర్గాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేశారని కూడా వారు స్పష్టం చేశారు. ప్రజలకు కూడా మధుసూదనా చారి రావాలనే కోరిక బలంగా ఉందని, అధిష్టానం ఆదిశగా ఆలోచన చేసి టికెట్ ఇవ్వాలంటూ నినాదించారు. మధుసూదనాచారిని కాదని ఎమ్మెల్యే గండ్రకు టికెట్ ఇస్తే తాము ఆత్మహత్య చేసుకోవడానికి కూడా సిద్ధమేనని పేర్కొన్నారు. కాగా టవర్ ఎక్కిన విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని వారిని సముదాయించి కిందకు దింపి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

*కొత్తగూడెం, ఆగష్టు 20 - ప్రభాతవార్త:*



ఈ నెల 21వ తేదీన సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లికిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభం అవుతుందని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గాంధీ జయంతి

*కొత్తగూడెం టౌన్, ఆగష్టు 20 - ప్రభాతవార్త:*



ఐటీ రంగాన్ని, కంప్యూటర్ రంగాన్ని దేశానికి పరిచయం చేసిన యోధుడు రాజీవ్‌గాంధీ అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్‌గాంధీ జయంతిని నఇర్వహించారు. టెలీకమ్యూనికేషన్స్ విప్లవంతో దేశాన్ని 21వ శతాబ్దంలో తీసుకెళ్లిన దార్శనీకుడు రాజీవ్‌గాంధీ, ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి ఆ రంగంలో విప్లవాత్మక మారునపలు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్నోసంస్కరణలు తీసుకొచ్చిన రాజీవ్ సమసమాజ స్థాపన కోసం కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనక్ ప్రసాద్, రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల, సకినాల వెంకటేశ్వరరావు, కొపునపల రమేష్, బద్ది కిషోర్, జలిల్, త్యాగరాజన్, డాక్టర్ శంకర్ నాయక్, ఆల్బర్ట్, కాలం నాగభూషనం తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేనెల 10న జరిగే బీసీ గర్జనను జయప్రదం చేయండి

*కొత్తగూడెం టౌన్, ఆగష్టు 20 - ప్రభాతవార్త:*

వచ్చేనెల 10వతేదీన కొత్తగూడెం క్లబ్‌లో జరిగే బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడిశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం లేపాక్షి హోటల్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీల హక్కుల సాధనకై అలుపెరుగని ఉద్యమాలు చేస్తున్న బీసీ జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్యకు తామంతా మద్దతు ఇస్తామని అన్నారు. బీసీ హక్కుల కోసం గత కొన్నేళ్లుగా ఉద్యమాలు చేస్తున్నప్పటికీ ఎన్నికల్లో హామీలు ఇస్తూ గద్దెనెక్కిన పార్టీలు మొండిచెయ్యి చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొదుమూరి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి బండి రాజుగౌడ్, రాష్ట్ర, జిల్లా నాయకులు తూముల శ్రీనివాస్, భూపతి శ్రీనివాసరావు, కురిమెళ్ల శంకర్‌లు పాల్గొన్నారు.



## మన వ్యాపారాలకు చెక్‌పెట్టే రోజులు అతిత్వరలో ఉన్నాయి... జాగ్రత్త...!!

### - కార్పోరేట్ సంస్థలను దూరం పెడదాం

*కొత్తగూడెం టౌన్, ఆగష్టు 20 - ప్రభాతవార్త:*





మనకు వారసత్వంగా వస్తునర్న వస్త్ర, కిరాణా, డిస్ట్రిబ్యూటర్స్, ఎలక్ట్రానిక్స్, టైలర్స్, బంగారం, వెండి, మొబైల్స్, కూరగాయలు, పండ్లు తదితర వ్యాపారస్తులందరికీ కార్పోరేట్ సంస్థలు, ఆన్‌లైన్ వ్యాపారాల దూకుడుతో మన వ్యాపారాలకు చెక్ పెట్టే రోజులు అతి త్వరలో రాబోతున్నాయని, అందరూ తస్మాత్ జాగ్రత్త అంటూ చిరువ్యాపారులు, వ్యాపార సంఘాలు రూపకరనత మొరిశెట్టి భవాని ప్రసాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డిస్ట్రిబ్యూటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కూరా శ్రీధర్‌లు తెలిపారు. ఏ ఊరిలో చూసినా కార్పోరేట్ సంస్థలు అత్యాధునిక హంగులతో వ్యాపారాలను ఏర్పాటు చేసుకుంటున్నారని, స్థానిక వ్యాపారులైన మన వాళ్లు కార్పోరేట్ యాజమాన్యాల పోటీకి తట్టుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, తరతరాలుగా చేస్తున్న వ్యాపార సంస్థలు మూసివేసే పరిస్థితి వస్తుందని వ్యాపారులంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. మనమంతా ఏకం కాకపోతే రాబోయే 4,5 సంవత్సరాల్లో మన వ్యాపార సంస్థలను మూసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని, ఈ కార్పోరేట్ దూకుడులు బ్రిటిషర్స్ పరిపాలించే విధంగా ఉందని, దీనికి ప్రభుత్వం కూడా స్థానికంగా ఉండి తరతరాలుగా వస్తున్న వ్యాపారస్తులను రక్షించేలా ఏర్పాట్లు తీసుకోవాలని కోరుతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

*ములకలపల్లి, ఆగష్టు 20 ప్రభాతవార్త :*

పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేసిన సంఘటన ఆదివారం ములకలపల్లి శివారులో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై సాయి కిషోర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ములకలపల్లి శివారులో అటవీప్రాంతంలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమచారం మేరకు తన సిబ్బందితో పేకాట స్థావరంపై దాడిచేశారు. ఈ దాడిలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.13,320 నగదు, మూడు సెల్‌ఫోన్లు, ఒక ద్విచక్రవాహనం, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు పేకాట ఆడుతున్న వారిపై కేసునమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి : గద్దల

*పాల్వంచ, ఆగష్టు 20 - ప్రభాతవార్త:*

గ్రామాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించి సీజనల్ వ్యాధులు అరికట్టాలని పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు సర్పంచ్ గద్దల రమేష్ డిమాండ్ చేశారు. వర్షాకాలం సీజన్ కావడం వల్ల దోమలు వ్యాప్తి చెందుతున్న సమయంలో సీజనల్ వ్యాధులైన మలేరియా,టైఫాయిడ్, డెంగ్యూ వైరల్ పీవర్ లాంటి సీజనల్ వ్యాదుల బారిన పడకముందే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## పాతపాల్వంచ మైసమ్మతల్లి దేవాలయంలో శ్రావణమాస బోనాలు

### - పల్లకి మోసిన ఎమ్మెల్యే వనమా

*పాల్వంచ, ఆగష్టు 20 - ప్రభాతవార్త:*



పాత పాల్వంచ గడియకట్టలోని శ్రీమైసమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాస బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. శ్రావనహసాపు మొదటి ఆదివారం దేవాలయంలో జాతర నిర్వహించారు. ఆనవాయితీగా తెల్లవారు జాము నుంచే పూజారులు సుమన్‌శాస్త్రీ, పవన్ శాస్త్రీల ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం అమ్మవారిని పాత పాల్వంచ పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, ముత్యాల కోటేశ్వరరావు, కొత్వాల సత్యనారాయణ, మంతపురి రాజుగౌడ్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి

*పాల్వంచ, ఆగష్టు 20 - ప్రభాతవార్త:*



పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్‌లో ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన జయంతి సందర్భంగా అందరికీ స్వీట్లు పంచారు. ఆయన చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఆయన గుర్తు చేశారు. చారీ, చాంద్‌పాషా, జలీల్, బద్ది కిషోర్, వీరయ్య చౌదరి, శెట్టిపల్లి వెంకట్, కుర్సం రమేష్, బత్తుల వెంకటేశ్వరరావు, లోగాని మురళి, వానపాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ రేగా

*కరకగూడెం,ప్రభాత వార్త:*

మండల పరిధిలోని కన్నాగూడెంలో 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిమించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదివారం ప్రారంభించారు. ఎంపీపీ రేగా కాళిక,కన్నాయిగూడెం సర్పంచ్ భూక్యా భాగ్యలక్ష్మి,అధికారులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

*మహబూబాబాద్, ఆగస్టు20, ప్రభాతవార్త*

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను మానుకోట డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో ఆదివారం పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్‌చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐటి రంగం, టెలిఫోన్‌రంగం మరెన్నో రంగాలను తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌గాంధీకే దక్కుతుందన్నారు. దేశ ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం వారిదని అన్నారు. రాజీవ్‌గాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని ప్రపంచ దేశాలే భారతదేశంవైపు తొంగిచూశాయని కొనియాడారు. అతని హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా నిలిచిన నాయకుడు రాజీవ్‌గాంధి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే బీదల పార్టీ అని బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని



అన్నారు. దేశ సరిహద్దుల్లో సైనికులు దేశాన్ని ఏలా రక్షిస్తున్నారో అదేవిధంగా భారతదేశ ప్రజలను సైనికుడిలా రక్షించి పేద ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. వారి సేవలను మరోక్కసారి స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నేటి యువత ముందుకు సాగాలని అన్నారు. దేశం కోసం త్యాగం చేసిన ఆ కుటుంబానికి రాబోయే ఎన్నికల్లో మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్ పోతురాజు రాజు, కోడి నాగలక్ష్మి, మండలపార్టీ అధ్యక్షుడు మిట్టకంటి రాంరెడ్డి, ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఐఎన్‌టియుసి అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, కాంగ్రెస్‌పార్టీ సీనియర్‌నాయకులు బెల్లంకొండ శ్రీనివాస్, దల్‌సింగ్, మహ్మద్ ఖలీల్, దిలీప్, సాయితేజ, భాస్కర్, వెంకన్న, ఇంద్రారెడ్డి, లింగస్వామి, రామచంద్రు, సుదర్శనచారి, పాపయ్యచారి, అశోక్, శంకర్‌నాయక్, భూక్య సునిల్, గురువయ్య, జమీల్, రమేష్‌నాయక్, సురేష్‌నాయక్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు



*చిన్నగూడూరు/మరిపెడ, ఆగస్టు20, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, రామడుగు అచ్యుతరావుల ఆధ్వర్యంలో భారీ గజమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పిటిసి శారధరవీందర్, మున్సిపల్ చైర్మన్ సింధూరరవినాయక్, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వెంకన్న, కుడితి మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు సుజాతవెంకన్న, స్రవంతి, భద్రయ్య, శ్రీనివాస్, గణేష్, హాతిరామ్, బిక్షం, కోఆప్షన్ సభ్యులు మక్సూద్, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని ప్రగతిబాటలో నడిపిన అజరామరుడు రాజీవ్‌గాంధీ

*మరిపెడ, ఆగస్టు20, ప్రభాతవార్త*



భారతదేశ ప్రజల కొరకు అవిశ్రాంతంగా శ్రమించిన ధీరుడు రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.కె తాజుద్దీన్ అన్నారు. ఆదివారం మున్సిపాలిటి కేంద్రంలో భారతరత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన ఊపిరి ఉన్నంత వరకు దేశ ప్రజల కొరకు నిర్విరామంగా శ్రమించిన ధీరుడు రాజీవ్‌గాంధీ అని అన్నారు. అన్నివర్గాల నిరుపేద ప్రజలకు అండగా నిలిచిన ఆపద్భాంధవుడు అని కొనియాడారు. ఈ జయంతి వేడుకల్లో నాయకులు ముదిరెడ్డి వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, ఉపేందర్, లింగయ్య, రంగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రాజోలు నూతన కాంగ్రెస్ గ్రామకమిటీ ఎన్నిక



*కురవి, ఆగస్టు20, ప్రభాతవార్త*

మండలంలోని రాజోలు గ్రామంలో భారత దేశ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన జెండా గద్దెపై పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం ఆధ్వర్యంలో గ్రామ నూతన కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షునిగా బందెల సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా కోలిశెట్టి రాములు, ప్రధాన కార్యదర్శిగా కొక్కు దయాకర్, కార్యదర్శులుగా పాశం రాంరెడ్డి, గండు కృష్ణ, కోశాధికారిగా గుంటుక అశోక్, కార్యవర్గ సభ్యులను, గ్రామ అనుబంధ సంఘాల నాయకులను ఎన్నుకున్నారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు అంబటి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి కురుమ దామోదర్, వెంకటప్రసాద్, మల్లారెడ్డి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రెడ్యా జన్మదిన వేడుకలు



*కురవి, ఆగస్టు20, ప్రభాతవార్త*

నియోజకవర్గ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడు ఎమ్మెల్యేపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ఆలయ మాజీ ధర్మకర్తలు మేక నాగిరెడ్డి, వెంకటనారాయణ, బజ్జూరి పిచ్చిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు తోట లాలయ్య, దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, దడిగల రవి, కొండపల్లి శ్రీదేవి, కొనతం విజయ్, గుగులోతు రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మానుకోటలో ఘనంగా బోనాలు

### -వివిధ ఆలయాల్లో బోనాలతో బారులు తీరిన భక్తులు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు20, ప్రభాతవార్త*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ఆదివారం భోనాల పండుగను భక్తులు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక కోర్టు సెంటర్‌లో ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. భక్తులు కోరుకున్న కొర్కెలు తీర్చే కొంగుబంగారం ముత్యాలమ్మ తల్లి అని వారి ప్రగాఢ విశ్వాసం. ఉదయమే భక్తులు తలస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి మట్టికుండలో నైవేద్యాన్ని ఏర్పాటు చేసికొని కుండ చుట్టూ వేప ఆకులతో అలంకరించి, కుండపై ముంతలో దీపాన్ని వెలిగించుకొని డప్పుచప్పుళ్లు, వివిధ వేశాధారణల నడుమ మహిళలు ఆలయానికి వెళ్లి పూలు, పసుపుకుంకమ సమర్పించి మొక్కులను చెల్లించుకున్నారు. శ్రావణ మాసం ఆదివారం కావడంతో భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. అనంతరం తమ మొక్కును బట్టి కోళ్లు, మేకలను బలిచ్చారు. సాయంత్రం బందుమిత్రుల నడుమ విందు ఆరగించి సంబరాలు జరుపుకున్నారు.

## ఏఐసిసి అధ్యక్షుడు ఖర్గేను కలసిన బలరాంనాయక్



*మహబూబాబాద్, ఆగస్టు20, ప్రభాతవార్త*

ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గేను, ఎస్సి, ఎస్టి, ఒబిసి, మైనార్టీ డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్ రాజేష్ లోథియా, ఎస్సి డిపార్ట్‌మెంట్ చైర్మన్ కె.రాజులను కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాంనాయక్ ఆదివారం కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టి డిక్లరేషన్‌పై చర్చించినట్లు తెలిపారు. ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధ తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

### -బిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్



*మహబూబాబాద్, ఆగస్టు20, ప్రభాతవార్త*

రాష్ట్రంలో కులవృత్తులను ప్రోత్సహిస్తూ అన్నివర్గాల ప్రజలను ఆదరిస్తూ సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌దే అని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో బిసి బంధు చెక్కులను 300మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, వివిధ వార్డు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, జెడ్పిటిసిలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలి

*తొర్రూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త*

గృహలక్ష్మి లబ్ధిదారులను గ్రామసభల ద్వారనే ఎంపిక చేయాలని మాజీ పిఏసీఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రామ్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలు వస్తున్నాయని ఓటర్లను ప్రభావితం చేసేందుకే గృహలక్ష్మి పథకాన్ని ముందుకు తీసుకొచ్చారు అని అన్నారు. ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం రేషన్ కార్డును చూపియాలని చెప్పిన గత 4 సంవత్సరాల కాలం నుండి రేషన్ కార్డులు మంజూరు చేయ్యలేదని రేషన్ కార్డులు లేని కుటుంబాల పరిస్థితి ఏమిటి అని విమర్శించారు. గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలన్ని గ్రామసభల ద్వారనే ఎంపిక



జరిగేదని కాని బిఆర్ఎస్ ప్రభుత్వం విరుద్ధంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు హడవిడి చేయడమే తప్ప ప్రజలకు బిఆర్ఎస్ చేసింది ఏమిలేదని అన్నారు. నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్ కాందాడి అచ్చిరెడ్డి, అశోక్‌రెడ్డి, మేకల కుమార్, సుంచు సంతోష్, దీకొండ మధు, మహిళ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, బూర్గుల ప్రశాంతి, రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు అభిరామ్ నాయక్, రాయిపెల్లి రాజు, రాంమూర్తి గౌడ్, కుశాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

*తొర్రూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త*



మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఆదివారం స్థానిక కా ంగ్రేస్ పార్టీ కార్యాయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాజీ పిఏసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి నేహ్రు, ఇంధిరగాంధీ, రాజీవ్ గాంధీలు ప్రధాన మంత్రిగా చేసి భారతదేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబమని కొనియాడారు. సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకుతెలంగాణ ఇచ్చారని అన్నారు. బిఆర్ఎస్ చెప్పే మాటలను నమ్మకుండా కాంగ్రేస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జక్కుల రామ్‌రెడ్డి, జిల్లా నాయకులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్ కాందాడి అచ్చిరెడ్డి, అశోక్‌రెడ్డి, మేకల కుమార్, సుంచు సంతోష్, దీకొండ మధు, మహిళ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, బూర్గుల ప్రశాంతి, రాజేష్ యాదవ్, యూత్ కాంగ్రేస్ అధ్యక్షుడు అభిరామ్ నాయక్, రాయిపెల్లి రాజు, రాంమూర్తి గౌడ్, కుశాల్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

*తొర్రూరు,ఆగస్టు 20,ప్రభాతవార్త*



తెలంగాణ స్కూల్ రికగ్నైజ్డ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ జిల్లా నూతన కమిటిని ఆదివారం డివిజన్ కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూలో ల్ల ఎన్నుకున్నట్లు ఎన్నికల కన్వీనర్ కొమ్మినేని భూపాల్‌రావు పరిశీలకులు మాజీ అధ్యక్షులు శంబారెడ్డి లు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా ముత్తినేని జయప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా చిర్రా యాకాంతం గౌడ్, కాశాధికారిగా వక్కంతుల అప్పారావు, చీఫ్ అడ్వైజర్‌గా కుడుముల శంబారెడ్డి, సలహాదారుగా అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శిగా కె శ్రీధర్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకునే విద్యా విధాన నిర్ణయాల్లో ట్రస్మాకు భాగస్వామ్యం కల్పించాలన్నారు. కరోనా మూలంగా 1500 పాఠశాలలు మూతపడ్డాయని ప్రస్తుతం రాష్ట్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో 10 వేల పాఠశాలల్లో 35 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నట్లు తెలిపారు. నూతన జిల్లా అధ్యక్షుడు జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కరానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని నియామకానికి సహాకరించిన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లండి... ముర్ముగోవా శాసనసభ్యులు సంకల్ప్ అమోన్కర్

*కొత్తగూడెం టౌన్, ఆగస్టు 20 - ప్రభాతవార్త:*

బీజేపీ కేంద్ర నాయకత్వం చేపట్టిన మేరా మట్టి... మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గానికి విచ్చేసిన గోవా రాష్ట్రం ముర్ముగోవా ఎమ్మెల్యే సంకల్ప అమోన్కర్




ప్రజల్లోకి విస్తృతంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను



తీసుకెళ్లేలా ప్రచారం చేయాలని చెప్పారు. లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం పట్టణంలోని ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన అసెంబ్లీ స్థాయి సమావేశంలో ఆయన పాలొనగని మాట్లాడారు. జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, రంగా కిరణ్, జోగు ప్రదీప్, కోనేరు నాగేశ్వరరావు, లక్ష్మణ్ అగర్వాల్, పైడిపాటి రవీందర్, రాయుడు నాగేశ్వరరావు, భూక్యా రాజేష్, వెంకటేశ్వర్లు, జైన్ , రమేష్ బాబు, నిర్మలాదేవి, రంజిత్, హరిహరన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కుల వృత్తులకు ప్రభుత్వం చేయూత : జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి

*నెల్లికుదురు, ఆగష్టు 20, ప్రభాతవార్త*



బిసి బందుతో ప్రభుత్వం కులవృత్తులకు చేయూతను అందిస్తుందని స్థాని జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురికి మంజూరైన బిసి బందు చెక్కులను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...కుల వృత్తులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేయూత అందిస్తుందని, లబ్దిదారులు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని (డబ్బులను) సద్వినియోగం చేసుకుని ఆర్దింకంగా ఎదుగాలని సూచించారు. అనంతరం మండలంలోని బ్రాహ్మణకొత్తపల్లి గ్రామానికి చెందిన అక్కర నవీన్ చారీ, నిడిగొండ రవిలకు రూ.1లక్ష చోప్పును మంజూరైన చెక్కులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతకుంట్ల యాకయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లు మురళి, నాయకులు బొల్లు లింగమూర్తి, పిడుగు యాకయ్య, జెల్ల సోమయ్య, షేక్ అజయ్‌పాష, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బగుడు,బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

*నర్సింహులపేట, ఆగష్టు 20, ప్రభాతవార్త*



బగుడు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రేస్ పార్టీ లక్ష్యమని మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సెంటర్లో స్వర్గీర మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని పురష్కరించకుని వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....రానున్న రోజుల్లో కాంగ్రేస్ పార్టీ జెండాను డోర్నకల్ నియోజకవర్గంలో ఎగురువేయడం ఖాయమని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దనాగారం స్టేజీ సర్పంచ్ బొబ్బ సంజీవరెడ్డి, గోపతండా ఉప సర్పంచ్ రాజేందర్, నాయకులు చిర్ర సతీష్, రామకృష్ణ, దస్రు, రమేష్, రామకృష్ణ, ఏకె ఖాన్, అశోక్‌రెడ్డి, అనీల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌గాంధీ జన్మదిన వేడుక

*ఇనుగుర్తి, ఆగష్టు 20, ప్రభాతవార్త*



స్వర్గీయ భారత మాజీ ప్రధాని రాజీవ్‌గాందీ 80వ జయంతి వేడుకను మండల కేంద్రంలో కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లీ సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు బైరు అశోక్, కొత్త మహేందర్‌రెడ్డి, ఇస్లావత్ చందు, బ్లాక్ కాంగ్రేస్ నాయకులు సారయ్య, గ్రామపార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్, బైరు శ్రీనివాస్, మండల నాయకులు యాకయ్య, రాములు, చరణ్‌రెడ్డి, రాము, నరేందర్, ఇస్తారి, యాదగిరి పాష, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ తెద్దాం..

**కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త**

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్య మంత్రిగా మళ్ళీ ఆశీర్వదించేందుకు సిద్ధం కావా లని ములుగు జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి ప్రజలను కోరారు. ఆదివారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంను ప్రారంభించారు. అనంతరం అంబెద్కర్ విగ్రహాన్ని పూలమాల వేశారు. బియ్యాల జనార్ధన్ విగ్రహం వద్ద దివంగత నేత ములుగు జెడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ 47వ జయంత్రి సందర్భంగా నివాళ్ళు అర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం నాగజ్యోతి మాట్లాడుతూ గడప గడపకు అందుతున్న కేసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షి తులైన కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన కొత్తగూడ మండల కేంద్రానికి చెందిన నాగబెల్లి రాకేష్, ఎండీ ఇమ్రాన్, రాజాలు, బిక్షపతి, నర్సింహా, గుగులోత్ శ్రీనుతో పాటు వేలుబెల్లి గ్రామానికి చెందిన రవి, సోమయ్య, సూర్య, రాకేష్ వర్మతో పాటు 20 కుటుంబాలకు గులాబీ కండవాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఓడీసిఎంఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్మణ బోయిన వేణు, అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్, గుంజేడు సర్పంచ్ అజీర రజిత రమేష్, పోగుళ్ళపల్లి సర్పంచ్ మంగమ్మ రవి, వేలుబెల్లి ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్, బానోత్ రమేష్, ఎస్సీ సెల్ మండల



ప్రధానకార్యదర్శి సిరిగిరి సురేష్, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగిరి, అజీర రాజన్న, సల్లూరి సారంగపాణి, ఇమ్రాన్, రాకేష్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కుసుమ జగదీష్ 47వ జయంతి వేడుకలు

**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మంగపేట మండలం కస్తూర్బా మహిళా మండలి వృద్ధాశ్రమం వద్ద సీనియర్ నాయకులు, మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జి, జడ్పీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు కుసుమ జగదీష్ జయంతి సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్ నర్రా శ్రీధర్, మహిళ మండల అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, మండల అధ్యక్షులు తోలేం నర్సింహారావు,



తుక్కని భాగ్యమ్మ, మండల ఆర్గనైజ్ సెక్రటరీ చల్లగురుగుల తిరుపతి, గ్రామ కమిటీ అధ్యక్షులు, యూత్ నాయకులు, గ్రామ సోషల్ మీడియా ఇన్చార్జులు, మండల సోషల్ ఇంచార్జ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపేట గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జగదీష్ జయంతి వేడుకలు



**మంగపేట రూరల్ ప్రభాతవార్త:**

మంగపేట మండలం రాజుపేట బిఆర్ఎస్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర మలి దశ ఉద్యమకారుడు, దివంగత నేత, ములుగు జిల్లా మొదటి పరిషత్ చైర్ పర్సన్, బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీష్ 47వ జయంతిని కేక్ కట్ చేసి నివాళులు అర్పించి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్‌తో గడిపిన జ్ఞాపకాలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సర్మించుకున్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ తోట రమేష్, యూత్ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్, మండల ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహరావు, బండ్ల మధుబాబు, జిల్లా జీవ వైవిధ్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు, మండల యూత్ అధ్యక్షులు గుమ్మల వీరాస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు చదలవాడ సాంబశివరావు, రాజమల్ల సుకుమార్, ప్రధాన కార్యదర్శి నిమ్మగడ్డ ప్రవీణ్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల నాగేంద్ర కుమార్, శంకర్ పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

**- కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**రాయపర్తి, ఆగస్టు 20, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపిపి జినుగు అనిమిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని కొలాన్‌పల్లి గ్రామంలో ఇటీవల వివాహాలు అయిన లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి పథకం నుండి మంజూరైన 100116 రూపాయల విలువగల చెక్కులను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మండల రైతుబంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ ఆలకుంట్ల రాజేందర్‌లతో కలిసి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ పేద బడుగు బలహీణ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని అన్నారు. మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు,



గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగాల నర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తోట సుదర్శన్, పార్టీ ముఖ్యనాయకులు, తోట నర్సింగం, మాచర్ల సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# గూడూరులో రాజీవ్‌గాంధీ జయంతి



**గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్‌పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గూడూరులో నిర్వహించారు. ఈమేరకు ఆ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రధానిగా రాజీవ్‌గాంధీ అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి స్వామి, ఎండి యాకుబ్‌పాషా, చంటి స్వామి, రసూల్, కన్నబోయిన వెంకన్న, మల్లేష్, శ్రీనివాస్, కొమ్మాలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి బంధు కింద 54 మందికి ఆర్థికసాయం

**గూడూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త**

బిసి బంధు కింద కులవృత్తుల వారికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థికసాయంలో భాగంగా తొలివిడతగా మండలంలోని 54 మందికి ఆదివారం చెక్కులు పంపిణి చేసినట్లు బిఆర్ఎస్‌పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు. ఈమేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు. మండలంలోని అప్పరాజుపల్లి, అయోధ్యాపురం, భూపతిపేట, బొౌదు గొండ, బొల్లెపెల్లి, చిన్నఎల్లాపురం, గాజులగట్టు, గోవిందాపురం, గూడూ రు, గుండెంగ, మచ్చర్ల, మదనాపురం, మట్టెవాడ, నాయకపల్లి, ఊట్ల, పొనుగోడు, రాజనపల్లి, సీతానాగారం, తీగలవేణి, వెంగంపేట గ్రామాలకు చెందిన ఈ లబ్ధిదారులకు తొలి విడతలో రూ.1 లక్ష చొప్పున మంజూరైన చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన ధరఖాస్తు దారులకు కూడా దశల వారీగా ఆర్థికసాయం విడుదలవుతుందని అన్నారు.

# ఏజెన్సీలో రహదారుల పునఃనిర్మాణం చేయాలి

**కొత్తగూడ ఆగస్టు 20 ప్రభాతవార్త**

ములుగు నియోజక వర్గంలోని కొత్తగూడ, గంగారం మండలంలోని రహదారుల పునఃనిర్మాణం చేయాలంటూ తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సి ప్రాంతంలో ఉన్న కొత్తగూడ, గంగారం మండలాల్లో రహదారులు ప్రాణాంతకంగా మారాయని, వాటిని మర మత్తులు చేయాలని అన్నారు. వాటితో పాటు మౌళిక సదుపాయాల కల్పనకు పాటు పడాలని జ్యోతిని కోరడం జరిగిం దన్నారు. ఈ కార్య క్రమంలో పెను రాంచంర్ పాల్గొ న్నారు.



# ఈ బాటకు బస్సులు రావా ?

**గుండ్లవాగు భాగానే ఉందని చెప్పిన హైవే అధికారులు**
**మంత్రి చెప్పడం లేదు .. కలెక్టర్ పట్టించుకోవడం లేదు ..**
**మూడు రోజులుగా ఇసుక లారీలు, మొరం లారీలు తరుచూ వస్తున్న వైనం**
**పసరా తాడ్వాయి మధ్యలో ఆగని లారీల రవాణా**
**బస్సులు నడిస్తే వంతెన బాగుండదా .. అనే సందేహాలు**
**నానా అవస్థలు పడుతున్న ప్రయాణికులు**
**బస్సులు నడవక ప్రైవేటు వాహనాలే దిక్కు అని మొర**

మేడారం, ప్రభాతవార్త : ఈ బాటకు బస్సులు రావా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల వాహనాలతో ఈ హైవే రోడ్డు రద్దీగా ఉంటుంది. గుండ్ల వాగు వంతెన బాగా లేదని వాహనాలు నడిస్తే ప్రమాదం ఏర్పడుతుందని ఈ వాయిస్ ఎవ్వరు అన్నారో కానీ అదంతా బాధాకరంగా మారింది. ఈ విషయం గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి దృష్టికి వెళ్ళింది. దీంతో వాహనాల రాకపోకలు నిలపండి, బస్సులు నడుపవద్దని ఆదేశించారు. ఈ క్రమంలో రెండు నెలలుగా బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికులు, నానా అవస్థలు పడుతున్నారు. మారుమూల గ్రామాల నుండి నిత్యావసరాలు, సామాగ్రి కొనుగోలు, వైద్యం కోసం వెళ్ళే రోగులు, బ్యాంకు రుణాల కోసం వెళ్ళే రైతులు బస్సులు నడుపకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. మేడారం, నార్లాపురం మీదుగా బస్సులు నడుపుతున్నారు. ఆ బస్సులు కూడా అరకొరగానే నడస్తున్నాయి. తాడ్వాయి నుండి పసరా మధ్యలో ఇసుక లారీలు, మొరం లారీలు తరుచూ వెళ్తున్నాయి.

**లారీలు నడుస్తుండే .. బస్సులు వద్దనే**

వంతెనపై నుండి లారీలు నడుస్తుంటే బస్సులు వద్దనే ఇదేమిటని ప్రజాప్రతినిధులు, అనేక గ్రామాల ప్రజలు, ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా ఇలాగే జరిగింది. ఇది రెండవ దఫాగా ఇంకెన్ని రోజులుగా బస్సులు నడపకుండా దాటి వేస్తారని అంటున్నారు. మీదుగా వెళ్ళాలంటే చాలా సమయం పడుతుంది. రోడ్లన్ని పాడువు తున్నాయి. ఈ రోడ్లు కూడా గుంతలు పడ్డాయి. పసరా నుండి గుండ్లవాగు వంతెనపై ఇసుక లారీలు వదుల సంఖ్యలో అధికబరువుతో వెళ్తున్నాయి. ప్రయాణికులు వెళ్ళే బస్సులను నడుపవద్దని, మంత్రి చెప్పారని, జిల్లా కలెక్టర్ అనడం ఏ మాత్రం సబబుగా లేదంటున్నారు. ఏది ఏమైనప్పటికి ప్రయాణికులకు మాత్రం అవస్థలు తప్పడం లేదు.

**ఇంకెన్నాళ్ళు ఇబ్బందులు పడేది ..?**

బస్సులు నిలిచి రెండు నెలలు దాటుతుందని, ఇంకెన్నాళ్ళుగా ఇబ్బందులు పడాలని పలు గ్రామాల ప్రజలు అధికారుల వైఖరిపై ధ్వజమెత్తుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రజల బాగోగులు చూసే విధంగా పనిచేయాల్సి ఉంటుంది. కానీ రాజకీయ నాయకుల మాటలను వింటూ ప్రయాణికులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. 10 రోజుల క్రితమే హైవే అధికారులు జంపన్నవాగు వంతెనను పరిశీలించి బాగానే ఉందని, ప్రమాదమేమీ లేదని ధృవీకరించారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. అయినప్పటికి ములుగు జిల్లా కలెక్టర్ పట్టించుకోకపోవడం ఏ మాత్రం బాలేదంటున్నారు.






## మల్లికార్జున కార్గేను కలిసిన సింగపురం ఇందిర



ప్రభాతవార్త, స్టేషన్‌ఘనపూర్, ఆగష్టు 20; ఢిల్లీలోని ఎఐసీసీ అధ్యక్షులు మల్లికార్జునకార్గేను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ,టీపీసీసీ ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిర ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు తెలంగాణాలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని హామీఇచ్చారు. అలాగే పార్టీ బలోపేతానికి తాను తీసుకుంటున్న విధానాలను కార్గేకు తెలియపర్చారు. అనంతరం కార్గే ఇందిరను శాలువతో సత్కరించి మరింత ఉత్సాహంతో పనిచేయాలని సూచించినట్లు ఇందిర తెలిపారు.

## శంకర్‌కు రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫి అవార్డు



కురవి, ఆగస్టు 20, ప్రభాతవార్త ప్రపంచ ఫొటోగ్రఫీ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రాఫీ అకాడమి వారు నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల ఫొటోగ్రఫి పోటీలలో పొట్రెట్ విభాగంలో మండలంలోని మొగిలిచెర్ల గ్రామానికి చెందిన శంకర్ సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ బహుమతి సాధించాడు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ రఘురాం చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. ఈ అవార్డు తనలో ఎంతో ఉత్తేజాన్ని ఇచ్చిందని ముున్ముందు మరెన్నో అవార్డులు సాధించడంలో ఇది ఎంతగానో తోడ్పడుతుందన్నారు. ఇప్పటివరకు సుమారుగా 44అవార్డులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ ఫొటోగ్రాఫర్ పట్టాణ్ హుస్సేన్‌ఖాన్, మండల, జిల్లా అసోసియేషన్ బాధ్యులు, తోటి ఫొటోగ్రాఫర్స్ శంకర్‌ను అభినందించారు.

## అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పట్టుదలతో పనిచేయాలి

**తమిళనాడు రాష్ట్ర మొదక్కురి ఎమ్మెల్యే డా.సి.కే.సరస్వతి**

ప్రభాతవార్త- హన్మకొండ: అధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పట్టుదలతో పనిచేసి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో అదేవిధంగా రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేయాలని తమిళనాడు రాష్ట్రం మొదక్కురిచి ఎమ్మెల్యే డా.సి.కే సరస్వతి అన్నారు. ఆదివారం నుండి 8 రోజుల పాటు పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సరస్వతి పర్యటించనున్న సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ శాలువాతో సత్కరించారు. ప్రతి బిజెపి కార్యకర్త బూత్ స్థాయి నుండి పట్టుదలతో పనిచేసి రానున్న ఎన్నికలలో నియోజకవర్గంలో, రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేయాలని ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి అదేవిధంగా రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వం చేస్తున్న మోసాలు, అవినీతి అక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని మోదక్కురిచి ఎమ్మెల్యే డా.సి.కే.సరస్వతి పిలుపునిచ్చారు.



## వరంగల్ తూర్పులో ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమం

**కార్యకర్తతో విస్తృత స్థాయి సమావేశం**

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: ఎమ్మెల్యే ప్రవాస కార్యక్రమంలో భాగంగా ఆదివారం వరంగల్ తూరున నియోజకవర్గ రాజశ్రీ గార్డెన్స్‌లో నిర్వహించిన విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉత్తరప్రదేశ్‌లోని బరేలి కంటోన్మెంట్ శాసనసభ సభ్యులు జంజీవ అగర్వాల్‌తో పాటు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటీవ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బిజెపి సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంజీవ్‌అగర్వాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిజెపి జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత రాజకీయాల్లోకి రావాలని నిస్వార్థమైన ప్రజలకు సేవ అందించడంతో పాటు ప్రతి ఒక్కరు దేశ సేవకు అంకితం కావాలని సూచించారు. అనంతరం తూర్పు నియోజకవర్గంలో ఎంతో కష్టపడి అంకితభావంతో పనిచేసి గత గ్రేటర్ మున్సిపల్ ఎన్నికల్లో 23వ డివిజన్ కార్పొరేటర్‌గా గెలిపించినందుకు గాను బిజెపి రాష్ట్ర యువ నాయకులు ఆడెపు శ్రీనివాస్‌ను ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ శాలువాతో ఘనంగా సత్కరించి ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో యువత చురుగ్గా పాల్గొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాషాయం జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా సీనియర్ నాతలు కుసుమ సతీష్, గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, ముఖ్య నాయకులు హరిశంకర్, రంజిత్, గోవింద్‌సింగ్, రఘునారెడ్డి, కొమ్మాకుల నాగరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న దండుగుల అశోక్



గణపురం, ఆగష్టు 20, ప్రభాతవార్త ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో మన తెలంగాణ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ గణపురం మండలకేంద్రానికి చెందిన దండుగుల అశోక్‌కు రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి దక్కింది. ఆదివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో అశోక్‌కు రాష్ట్ర మంత్రులు ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎస్సీ, గిరిజన, బీసీ, మైనార్టీ, వికలాంగుల శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ చేతుల మీదుగా ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న అశోక్‌ను వరంగల్ ఉమ్మడి జిల్లా రిపోర్టర్లు, ఫోటోగ్రాఫర్లు అభినందించారు.